నమస్తే తెలంగాణ

రంగారెడ్డి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 15°

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntrangareddy.com పేజీలు : 16

తొలి ఫలం నేడే ఆరంభం

ఎస్ఆర్‌డీపీ మొదటి ప్రాజెక్టు అందుబాటులోకి..

అయ్యప్ప సొసైటీ వద్ద నేడు అండర్‌పాస్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్

ఏడాదిలోపే మొదటి దశ పూర్తి

సెంటర్ స్ప్రెడ్‌లో...



concept pic



'గేటెడ్' గృహమే కదా.. స్వర్గసీమ

పచ్చటి చెట్లు, చక్కటి సెక్యూరిటీతోపాటు సకల సదుపాయాలకే ఓటు

ధర ఎక్కువైనా వాటివైపే మొగ్గు

మారుతున్న నగరవాసుల అభిరుచి

ఔటర్ చుట్టూ పెరుగుతున్న కొత్త ట్రెండ్

మూడేళ్లలో 31 చోట్ల 'కమ్యూనిటీ'లు

16

చుట్టూ పచ్చటి చెట్లుండాలి. చక్కటి సెక్యూరిటీ ఉండాలి. పిల్లలకు ఆటస్థలాలు, పెద్దలకు వాకింగ్ ఏరియా ఉండాలి. అక్కడే క్లబ్, జిమ్, పార్క్ ఉంటే మరీ మంచిది. స్విమ్మింగ్ పూల్ కూడా ఉంటే ఎండాకాలం వినోదానికి కొరతే ఉండదు. ఫ్లాట్ లాంటి షేరింగ్ ప్రాపర్టీ కన్నా మనకే సొంతమైన ప్లాట్‌తో కూడిన ఇల్లు దొరికితే అంతకన్నా అదృష్టం ఇంకేముంటుంది. కొంచెం ధర ఎక్కువైనా సరే.. ఇన్ని సదుపాయాలు ఉండాలని కోరుకుంటున్న వారి సంఖ్య రానురానూ పెరుగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలోనే ఆదిబట్ల, బండ్లగూడ, నెక్నాంపూర్, కోకాపేట, గండిపేట, శంకర్‌పల్లి, అమీన్‌పూర్, దూలపల్లి, బాచుపల్లి, మోఖిల, గుండ్లపోచంపల్లి, ఉస్మాన్‌నగర్, శ్రీనగర్, కిష్టారెడ్డిపేట, కొల్లూరు, కిస్మత్‌పూర్, భౌరంపేట, మల్లంపేట, గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య పెరుగుతున్నది. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ గత మూడేళ్ల కాలంలో 31 చోట్ల కొత్తగా ఇలాంటివి నిర్మితమవడం మారుతున్న నగరవాసి అభిరుచికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ నేపథ్యంలోనే గేటెడ్ కమ్యూనిటీలకు పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని హెచ్ఎండీఏ కూడా అన్ని ధ్రువీకరణ ప్రతాలు కలిగిన రియల్టర్లకు కేవలం పదిహేనురోజుల్లోపే అనుమతులు ఇస్తుండడం గమనార్హం.

- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో జిల్లాకు ప్రాతినిధ్యం

సభ్యులుగా నర్సింహా, రాంబల్‌నాయక్ నియామకం

(రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో జిల్లాకు చెందిన ఇద్దరికి ప్రాతినిధ్యం లభించింది. ఎర్రొళ్ల శ్రీనివాస్‌ను కమిషన్ చైర్మన్‌గా, మరో నలుగురిని సభ్యులుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించగా.. మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన చిలకమర్రి నర్సింహా, కేశంపేట మండలానికి చెందిన రాంబల్‌నాయక్‌కు సభ్యులుగా అవకాశం దక్కింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. మలివిడత తెలంగాణ ఉద్యమంలో, టీఆర్ఎస్ పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న వారిని సభ్యులుగా నియమించడంపై ఆ పార్టీ జిల్లా శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.


షాద్‌నగర్: మంత్రి మహేందర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నాయకులు


కొత్తూరు: కలెక్టర్ రఘునందన్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు


కేశంపేట: మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మమ్మ, ఎంపీడీఓ పద్మజ


కొత్తూరు: ఎంఈఓ కార్యాలయంలో పీఆర్టీయూ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మండల విద్యాధికారి కృష్ణయ్య


షాద్‌నగర్‌టౌన్: మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో 41రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రకాశ్, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న శ్రీకాంత్ తదితరులు

ప్రతీ పల్లెకు బీటీ రోడ్డు

★ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

★ రూ.కోటితో చింతగూడ గ్రామానికి బీటీ రోడ్డు

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డును ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ స్పష్టంచేశారు. ఫరూఖ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంపై చింతగూడ గ్రామ సర్పంచ్ ఆనంద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతీ గ్రామంలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను సంపూర్ణంగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాశిరెడ్డిగూడ గ్రామం నుంచి చింతగూడ గ్రామం వరకు 2.2 కి.మీ మేర బీటీ రోడ్డును ఏర్పాటు చేసేందుకు రూ. కోటి నిధులను మంజూరు చేశామని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సువర్ణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఆగమయ్య, వార్డు సభ్యులు రవీందర్‌రెడ్డి, అర్జునయ్య పాల్గొన్నారు.


ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ ఆనంద్, గ్రామస్తులు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

కొత్తూరు: ఇన్ముల్‌నర్వ గ్రామానికి చెందిన పాండురంగకు ఇన్ముల్‌నర్వ మాజీ ఉప సర్పంచ్, టీఆర్ఎస్ నాయకుడు పెంటనోళ్ల యాదగిరి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఆర్నెళ్ల క్రితం బి.పాండురంగ అనారోగ్యానికి గురవ్వటంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సచేయించారు. కుటుంబసభ్యులు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా లబ్ధిదారుడికి రూ.17,500 చెక్కు మంజూరైంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకుంటున్నదని యాదగిరి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములుయాదవ్, నాయకులు మాణిక్యం, రమేష్, రవి, శేఖర్, శీనుయాదవ్, జంగయ్య పాల్గొన్నారు.


పాండుకు చెక్కును అందిస్తున్న మాజీ ఉప సర్పంచ్ యాదగిరి

'ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం'

కొందుర్గు: ప్రజల ఐక్యతతోనే గ్రామం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని టీటీడీ కృష్ణ అన్నారు. మంగళవారం శ్రీరంగాపూర్ గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామజ్యోతిపై కమిటీ సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులను సరిగ్గా వినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యూసుఫ్ పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న టీటీడీ కృష్ణ

'రేషన్ డీలర్‌ను నియమించాలి'

కేశంపేట: తొమ్మిదిరేకుల గ్రామంలో రేషన్ డీలర్‌ను నియమించాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 3 నెలల క్రితం రేషన్ డీలర్ నర్సింహారెడ్డి మృతిచెందాడు. అప్పటి నుంచి గ్రామంలో రేషన్ డీలర్‌ను నియమించకపోవడంతో పేదలు రేషన్ సరుకులు తీసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నర్సింహారెడ్డి కుటుంబంలో ముగ్గురికి ప్రభుత్వ ఉద్యోగాలు, 20 ఎకరాల భూమి ఉందని, రేషన్ డీలర్‌గా గ్రామంలోని పేదలకు అవకాశం కల్పించాలని వారు వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహ పాల్గొన్నారు.

8, 9 తేదీల్లో వివేకానంద క్రీడోత్సవాలు

కొందుర్గు: జిల్లెడ్‌చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 8, 9 తేదీల్లో వివేకానంద క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెన్నయ్య, అంజి, శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన యువకులు క్రీడల్లో పాల్గొనాలని వారు తెలిపారు. క్రీడల్లో పాల్గొనేవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.5116, రెండవ బహుమతిగా రూ.3116 అందజేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9640371381, 9640687790లను సంప్రదించాలని వారు కోరారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు

కొందుర్గు: మహిళపై అసభ్యంగా వ్యవహరించిన ఓ వ్యక్తిపై జిల్లెడ్‌చౌదరిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని వనంపల్లికి చెందిన బోయ అంజనేయులు, తెలుగు శివకుమార్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళపై సోమవారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించారు. ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లింగం తెలిపారు.

కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాలు

కొత్తూరు: కొత్తూరు, నందిగామ మండలాల పరిధిలో మంగళవారం కొడిచర్లలో 400, జంగొనిగూడలో 204 పశువులకు టీకాలను వేసినట్లు పశువైద్యాధికారులు స్వార్థి, సునీత తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు జంగయ్య, సిబ్బంది నరేందర్, కృష్ణ, రవి, శ్రీధర్, నర్సింహ, బాలరాజు, జ్యోతి, అన్నపూర్ణ, లింగం, జంగయ్య పాల్గొన్నారు.


పశువుకు టీకా వేస్తున్న డాక్టర్ స్వార్థి

సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బాబయ్య


సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బాబయ్య తదితరులు

షాద్‌నగర్, నమస్తే తెలంగాణ: సీఎం కేసీఆర్‌ను టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపామని అందె బాబయ్య పేర్కొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం ఆరా తీశారని, మిషన్ భగీరథ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారని వివరించారు. తెలంగాణలోని ముదిరాజ్‌ల సంక్షేమం దృష్ట్యా ముదిరాజ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో భూమిని కేటాయిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే టీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో భాగంగా షాద్‌నగర్, జడ్చర్ల, కల్వకుర్తితోపాటు కొడంగల్ నియోజకవర్గంపై దృష్టి సారించాలని సీఎం చెప్పినట్లు తెలిపారు. సీఎంను కలిసినవారిలో టీఆర్ఎస్ నాయకులు సూర్యప్రకాష్, శ్రీశైలంగౌడ్ ఉన్నారు.

ఆటో స్టార్టర్ల తొలగింపు


స్వచ్ఛందంగా స్టార్టర్లను తొలగిస్తున్న రైతులు

కొత్తూరు: కొత్తూరు మండలం ఎస్బీపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో గతంలో రైతులు పొలాల్లో బోరు మోటార్లకు బిగించిన ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం ఎంతో పాటుపడుతున్నట్లు.. అందులో భాగంగానే జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయటం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఇప్పుడు రైతులకు ఆటో స్టార్టర్లు అవసరంలేదన్నారు. విద్యుత్‌ను, విలువైన నీటిని సైతం రైతులు వృథా చేయకుండా రైతులు జాగ్రత్తపడాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంతోపాటు మండలంలోని రైతులు ఆటో స్టార్టర్లను తొలగించాలని కోరారు.


కేశంపేటలోని వెంకటేశ్వరస్వామి ఆలయం వెనుకాల ఇండ్ల మధ్యలో ఐడియా టవర్ ఏర్పాటు వద్దని ఎంపీడీఓ వినతిపత్రం అందజేస్తున్న కాలనీ ప్రజలు

జాతీయ స్థాయిలో విద్యార్థి ప్రతిభ

షాద్‌నగర్‌టౌన్: జాతీయ స్థాయిలో నిర్వహించిన డ్రాప్ బాల్ చాంపియన్‌షిప్‌లో పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థి కడావత్ బిచ్చు ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీల్లో తృతీయ బహుమతి గెలుపొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ విశ్వనాథ్ మంగళవారం తెలిపారు. మహారాష్ట్ర డ్రాప్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 28 నుంచి 31 వరకు మహారాష్ట్రలో నిర్వహించిన 8వ జాతీయ స్థాయి జూనియర్ డ్రాప్ బాల్ చాంపియన్‌షిప్, 6వ ఫెడరేషన్ కప్ -2017పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిచ్చును ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు శ్రీనివాస్‌రావు, కేపీ చారి పాల్గొన్నారు.


ఉత్తమ ప్రతిభ కనబర్చిన బిచ్చును అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, డైరెక్టర్లు

వరి నారు పెంపకంలో

సస్యరక్షణ చర్యలు పాటించాలి



- చలి తీవ్రత, తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవాలి
- నాటు సమయంలో మెళకువలు పాటించాలి
- ఇబ్రహీంపట్నం ఏఓ వరప్రసాద్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్ : జిల్లాలో ఈ ఏడాది వర్షాలు అధికంగా కురిసి చెరువులు, కుంటలు దాదాపుగా నిండాయి. దీనికితోడు ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో యాసంగిలో వరి సాగు పెరిగే అవకాశమున్నది. ఈ క్రమంలో ప్రస్తుతం రైతులు యాసంగి సాగు పనుల్లో బిజీగా ఉన్నారు. చాలా వరకు నాట్లు వేసేందుకు సిద్ధమవుతుండగా, కొన్నిచోట్ల ఇటీవలే నార్లు పోశారు. కాగా, చలి తీవ్రతతో నారు ఎదుగల తక్కువగా ఉంటున్నది. దానికితోడు తెగుళ్లు సోకే అవకాశమున్నది. ఈ క్రమంలో రైతులు కొన్ని జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయాధికారుల సలహాలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి వరప్రసాద్‌రెడ్డి సూచిస్తున్నారు.

విత్తన శుద్ధి

లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలి. కొనుగోలు రసీదును భద్రపర్చుకోవాలి. విత్తనాలు మొలకెత్తే సమయంలో సమస్యలు వస్తే దుకాణదారుపై చర్యలు తీసుకోచ్చు.

తడి పద్ధతి విధానంలో.. లీటరు నీటికి 1.5గ్రాముల చొప్పున కార్బండిజమ్ పొడిని కలిపి 30 కిలోలకు సరిపడే ద్రావణాన్ని తయారు చేసుకోవాలి. ఆ ద్రావణంలో 12నుంచి 24గంటల వరకు విత్తనాలను నానబెట్టాలి.

పొడి విధానంలో.. కిలో విత్తనానికి 3గ్రాముల చొప్పున కార్బండిజమ్ పొడిని పట్టించాలి.

సేంద్రీయ పద్ధతిలో.. కిలో విత్తనానికి ఒక లీటరు నీరు, ఐదు గ్రాముల చొప్పున సూడోమోనాస్ పొడిని కలుపుతూ 30కిలోల విత్తనానికి సరిపడే ద్రావణాన్ని తయారుచేయాలి. ఈ ద్రావణంలో విత్తనాలను 12 నుంచి 24గంటలపాటు నానబెట్టాలి.

ఒకవేళ కొత్త విత్తనాలు వేయదలిస్తే మొలక శాతం పెరుగడానికి 50లీటర్ల నీటిలో నత్రికామ్లం 30మిల్లీలీటర్లను కలిపి 12గంటలు నానబెట్టాలి.

నారుమడిలో సస్యరక్షణ చర్యలు

ఈ సీజన్‌లో చలి తీవ్రత అధికంగా ఉంటుంది. కాబట్టి మామూలు విధానంలో కాకుండా పొలంలో 10సెంటీమీటర్ల ఎత్తులో బెడ్డును ఏర్పాటు చేసి నారు పోయాలి. దీంతో చలి నుంచి కొంత మేర రక్షించవచ్చు.

నారు పోసిన నాలుగైదు రోజులు తరువాత నారుమడిలో కిలో యూరియా, 2కిలోల డీఏపీ, కిలో పొటాష్‌ను చల్లాలి.

చలి తీవ్రతతో నారు ఎరుపు రంగులోకి మారి చనిపోతుంది. దీని నివారణకు లీటరు నీటికి 2గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్‌ను కలిపి పిచికారి చేయాలి.

నారుమడిలో ఆకుపచ్చ తెగులు కనిపిస్తే లీటరు నీటికి కార్బండిజమ్ పొడిని 1.5గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి. నారుమడి ఎరుపు రంగులోనే ఉంటే నాలుగైదు రోజుల వ్యవధిలో ఫార్ములా-4, ఫార్ములా-5ను రెండుసార్లు పిచికారి చేయాలి. దీంతో సూక్ష్మధాతు లోపాన్ని నివారించవచ్చు.

వానకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈసారి వరిపై కాండం తొలిచే పురుగు ప్రభావం ఉండే అవకాశముంది. కావున 15రోజుల నారుకు కిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను చల్లాలి. నాటు వేసే వారం రోజుల ముందు మరోసారి చల్లాలి.

చలి నుంచి రక్షణ..

చలికాలంలో రాత్రివేళల్లో నారుమడిలో నీటిని తీసివేయాలి. ఉదయాన్నే వెచ్చని బోరు నీటిని పెట్టాలి. ఎత్తైన నారుమడిలో నారును పెంచాలి. మంచు ప్రభావంతో నారు చనిపోతుంది. కాబట్టి నారుమడి చుట్టూ కొంత ఎత్తులో కట్టెలను కట్టి వాటిపై పాత బట్టలను కానీ, పాలిథిన్ కవర్లను కానీ కప్పాలి.

నాటువేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

25 నుంచి 30రోజుల నారును మాత్రమే నాటుకోవాలి. నాటువేసే సమయంలో నారు చివరి ఆకులను తుంచితే మంచిది. నాటు వేసే ముందు లీటరు నీటికి 2.5 మి.లీ. చొప్పున క్లోరోఫైరిపాస్ మందును కలిపి 50లీటర్ల ద్రావణాన్ని తయారు చేయాలి. ఈ ద్రావణంలో నారును ముంచితే రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు.



రాంబల్‌నాయక్ నియామకంపై హర్షం

కేశంపేట : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా టీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడావత్ రాంబల్‌నాయక్‌ను ప్రభుత్వం నియమించింది. దీంతో ఆ పార్టీ మండల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాంబల్‌నాయక్ టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉండి కేశంపేట మండలాధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషన్ సభ్యుడిగా నియమించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, నియామకానికి కృషి చేసిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాంబల్‌నాయక్ నియామకంపై ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ సురేందర్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, జగదీశ్వర్‌గౌడ్, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యాదగిరిరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

టీఆర్ఎస్ నాయకుల సన్మానం

షాద్‌నగర్ టౌన్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా ఎన్నికైన రాంబల్‌నాయక్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో టీఆర్ఎస్వీ నాయకుడు జాంగారి రవి ఆధ్వర్యంలో సన్మానించారు. కమిషన్ సభ్యుడిగా నియమించిన సీఎం కేసీఆర్‌కు, సహకరించిన ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వాల్యానాయక్, యువజన విభాగం నాయకుడు రమేశ్ ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన రాంబల్‌నాయక్‌ను సన్మానించి స్వీట్ తినిపిస్తున్న రవి తదితరులు

టెండరు ప్రకటన

O/o. జిల్లా విద్యాశాఖాధికారి
రంగారెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా యందు గల ఆదర్శ పాఠశాలలో ఈ దిగువ తెలియచేయబడిన వృత్తి విద్యా కోర్సులను 2017-18 సంవత్సరము యందు ప్రవేశ పెట్టడం జరిగింది. 1. Media & Entertainment, 2.Retail, 3. Apparel, 4. Beauty & Wellness, 5. Agriculture, 6. IT & ITES, 7. Tourism & Hospitality.

ఈ కోర్సులకు కావలసిన పరికరములను కొనుగోలు చేయుటకు గాను టెండర్లను ఆహ్వానించడమైనది. వాటి యొక్క పూర్తి విలువ రూ. 44.13 లక్షలు. అదే విధంగా కొత్తగా ఏర్పడిన (6) మండలాలలో భవిత సెంటర్లలో ప్రత్యేక అవసరములు గల విద్యార్థులకు (MR,CP, HI & Physiotherapy Material) పరికరములను సరఫరా చేయుటకు గాను సీల్డు టెండర్లు కోరనైనది. వాటి యొక్క పూర్తి విలువ రూ. 4,69,440/-.

టెండర్లకు సంబంధించిన దరఖాస్తు ఫారములను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం రంగారెడ్డి జిల్లా, స్ఫూర్తి భవన్ కలెక్టర్ గారి కార్యాలయం, 5వ అంతస్తు, లకిడికాపూల్ నుండి వృత్తి విద్యకు రూ. 5,000/- మరియు భవిత సెంటర్లకు గాను రూ. 2,000/- డి.డి. రూపంలో జిల్లా విద్యాశాఖాధికారి, రంగారెడ్డి జిల్లా గారి పేరున చెల్లించి తేది: 04-01-2018 నుండి తేది: 11-01-2018 మధ్యాహ్నం 2-00 గంటల వరకు పొందవచ్చును.

పూర్తిచేసిన సీల్డు టెండర్లను తేది: 11-01-2018 సాయంత్రం 4.00 గంటలకు జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో తెరువబడును. పూర్తి వివరములకు సంప్రదించవలసిన కార్యాలయం సెల్ నెంబర్: 9603216079.

సం/- జిల్లా విద్యాశాఖాధికారి
రంగారెడ్డి జిల్లా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం, నమస్తేతెలంగాణ : వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరాను హర్షిస్తూ ఇబ్రహీంపట్నంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పాలిట దేవుడిగా మారాడన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. గతంలో విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. 24గంటల విద్యుత్ సరఫరా దేశంలోనే చారిత్రాత్మకమని కొనియాడారు. రైతుల కోసం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పంటలను అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలతోపాటు కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్, నాయకులు ముదిగొండ అజయ్, కట్ట గణేశ్, ఐలయ్య, రాజశేఖర్‌రెడ్డి, రవి, శ్రీహరి, శ్రీశైలం, మహేశ్, రోహిత్‌రెడ్డి, ఫైసల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హాకీ జాతీయ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



విద్యార్థి మధును సన్మానిస్తున్న జిల్లా హాకీ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు

హయత్‌నగర్ : ఒడిశా రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి 14 వరకు జరుగనున్న అండర్-14 8వ జాతీయ స్థాయి హాకీ పోటీలకు హయత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మధు ఎంపికయ్యాడు. ఈ మేరకు విద్యార్థిని జిల్లా హాకీ సంఘం అధ్యక్షుడు కొండ విజయ్‌కుమార్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొండ విజయ్‌కుమార్ మధుకు రూ.2వేల నగదును అందజేశారు. జాతీయ పోటీల్లో మధు ప్రతిభ కనబరిచి పతకం సాధించాలని వారు ఆకాంక్షించారు.

జాతీయ స్థాయి డ్రా ప్రో బాల్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కడ్తాల్ : మహారాష్ట్రలోని పర్భనీ పట్టణంలో డిసెంబర్ 25 నుంచి 31 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి జూనియర్ డ్రా ప్రో బాల్ పోటీల్లో మండలంలోని రావిచేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన షాహినాజ్, ప్రవీణ్‌కుమార్ ప్రతిభ కనబరిచారు. 8వ తరగతి చదువుతున్న షాహినాజ్ మూడో స్థానంలో నిలిచారు. 9వ తరగతి చదువుతున్న ప్రవీణ్‌కుమార్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వారికి నిర్వాహకులు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రెడ్డి, పీఈటీ డాక్యానాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ బేరింగ్‌ల విక్రేతలు అరెస్ట్


సుమారు రూ.40 లక్షల విలువ చేసే నకిలీ బేరింగ్‌లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ బేరింగ్స్

బేగంపేట : నకిలీ బేరింగ్‌లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను సికింద్రాబాద్ మహంకాళి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ రాణిగంజ్‌లో యోగేష్ సుప్రీం బేరింగ్స్, సత్యనారాయణ వెంకటేశ్వర ఏజెన్సీ పేరుతో బేరింగ్‌లను విక్రయిస్తున్నారు. వీరు తమ షాపుల్లో మల్టీనేషనల్ కంపెనీలకు చెందిన ఎస్‌కేఎఫ్, ఎఫ్ఏజీ, ఎన్‌బీసీ పేర్లతో నకిలీ బేరింగ్‌లు విక్రయిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న టీఏసీటీ ఇండియా ప్రతినిధులు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వారి దుకాణాలలో తనిఖీలు చేయ గా పెద్ద ఎత్తున నకిలీ బేరింగ్‌లు బయట పడ్డాయి. వారి నుంచి సు మారు రూ.40 లక్షల విలువ చేసే బేరింగ్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతనం ఆ రెండు షాపుల యాజమానులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



శ్రీనివాస్ (ఫైల్)

జవహర్‌నగర్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చే సుకుంది. ఎస్సై నాగరాజు కథనం ప్రకారం.. సూర్యపేట జిల్లా తిరుమలగిరి మండలం చిన్న పరిశాల గ్రామానికి చెందిన కన్నెబోయిన శ్రీనివాస్(36) బాలాజీనగర్‌లోని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం లో భార్య శ్రవంతి, ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నారు. శ్రీనివాస్ ఓ బేకరీలో పని చేస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున బేకరీకి వెళ్లడానికి అంబేద్కర్‌నగర్ ప్రధాన రోడ్డు వద్ద కేఎన్ఆర్ కాలనీ బస్టాప్ వద్దకు వస్తున్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీకొట్టింది. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న

నకిలీ విద్యార్థుల ముఠా అరెస్ట్



పోలీసుల అదుపులో నకిలీ విద్యార్థులు

గోల్నాక : విద్యార్థి సంఘాల నాయకులమని నమ్మబలుకుతూ పలు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పతున్న ముగ్గురు నకిలీ విద్యార్థుల ముఠాను అంబర్‌పేట పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఆనంద్‌కుమార్ కథనం ప్రకారం...భువనగిరికి చెందిన వడ్డేపల్లి రాకేష్ (31), సూర్యపేటకు చెందిన అజారుద్దీన్(29), నాగర్‌కర్నూల్‌కు చెందిన జె.ప్రసాద్(30)లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. బీసీ విద్యార్థి వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా విజిటింగ్ కార్డ్స్ తయారు చేసుకొని నగరంలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం అంబర్‌పేట రామంతాపూర్ రోడ్‌లోని ఓ ప్రైవేటు కాలేజీ యాజమాన్యాన్ని బెదిరించి రూ.లక్ష డిమాండ్ చేశారు. కాలేజీ వారు రూ.3వేలు ఇచ్చి మిగిలిన మొత్తం వారం రోజుల్లో చెల్లిస్తామని తెలపడంతో వారు వెళ్లిపోయారు. తిరిగి వారు మంగళవారం కాలేజీకి వచ్చి బెదిరింపులకు గురిచేశారు. అదే సమమంలో నిఘాలో ఉన్న పోలీసులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరు కొంత కాలంగా పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు తమ విచారణలో తేలిందని ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ఒక్క ప్రమాదమూ జరుగలేదు

- పోలీసుల ముందస్తు హెచ్చరికలు..అవగాహన
- వాహనదారుల్లో పెరిగిన క్రమశిక్షణ
- పకడ్బందీగా వ్యూహాలు అమలు
- రక్తం బొట్టు పడకుండా.. న్యూ ఇయర్ వేడుకలు సక్సెస్



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సర వేడుకలు ఈ సంవత్సరం ప్రశాంతంగా జరిగాయి. పోలీసుల ముందస్తు హెచ్చరికలు.. అవగాహనతో ఈ వేడుకల్లో ఒక్క ప్రమాదం చోటుచేసుకోలేదు. ఒక్క రక్తం బొట్టు కూడా పడలేదు. దీంతో ఇటు పోలీసులు, అటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలు వచ్చాయంటే అర్ధరాత్రి రోడ్డుపై రయ్‌మంటూ ర్యాష్ డ్రైవింగ్‌లు.. తాగిన మైకంలో వచ్చిపోయే వాహనాలతో గతంలో ఆందోళన పడాల్సిన పరిస్థితి ఉండేది. ఈ ఏడాది మాత్రం గతంలో జరిగిన ప్రమాదాలను, జరగడానికి గల కారణాలను విశ్లేషించిన పోలీసులు ఒక్క చుక్క రక్తపు బొట్టు కూడా పడకుండా వేడుకలను సాఫీగా జరిగేలా చేశారు. ఇంత సాఫీగా వేడుకలు పూర్తి చేయడంలో ఈ సారి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు సక్సెస్ సాధించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, మద్యం మత్తులో వా హనాలు నడపడం వంటి నిర్లక్ష్యాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయి. 31వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదం జరిగిందంటే ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌తోనే జరుగుతుంటాయి. వీటన్నింటిని గుర్తించిన పోలీసులు వారం రోజుల ముందు నుంచి హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ ఉంటుందంటూ ప్రచారం చేశారు. దాంతో పాటు ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ప్ర మాదాలు జరుగుతాయని, అతి వేగం ప్రాణాలు తీస్తుందంటూ ప్రచారం చేశారు. నిబంధనలు పాటించాలంటూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

వ్యూహాలు ఇలా అమలు చేశారు

ముందస్తు ప్రచారం మేరకు మూడు కమిషనరేట్‌ల ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ అర్డర్ పోలీసులతో సంయుక్తంగా నిఘాను ఏర్పాటు చేశారు. ఇందులో పెట్రోలింగ్ మొబైల్స్ కూడా ఆయా కాలనీలు బస్తీలలో తిరుగుతూ విజుబుల్ పోలీస్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో రోడ్లపై పోలీసులు ఉండడంతో వేడుకల్లో ఎవరు కూడా అతిగా చేయలేదు. దీంతో ఎలాంటి ఘటన కూడా చోటు చేసుకోలేదు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై విస్తృత ప్రచారం

పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తూ కేసుల నమోదు చేసి తల్లిండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్‌లు ఇచ్చారు. పట్టుబడిన మందుబాబులను జైలుకు కూడా పంపించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే శిక్ష తప్పదనే నమ్మకానికి వచ్చి చాలామంది ట్రాఫిక్ నిబంధనలను పాటించారు. దీంతో ఈ కొత్త ఏడాది హైదరాబాద్ జీరో యాక్సిడెంట్ ఇయర్‌గా నమోదైయ్యి, క్రమశిక్షణ డ్రైవింగ్ కారణంగా నగరం సురక్షితమని నిర్ధారించింది.

గత ఏడాది డిసెంబరు 31 రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పోలీసులందరూ రోడ్లపైనే ఉండడం, ప్రత్యేకంగా స్టాపర్ బోర్డ్స్, ఎస్ కర్వ్‌లు ఏర్పా టు చేసి వేగ నియంత్రణకు బ్రేక్ పెట్టడంతో వాహనదారులు క్షేమంగా కొత్త సంవత్సరం రోజు ఇంటికి చేరుకున్నారు. మూడు కమిషనరేట్‌ల పరిధిలో పోలీసుల నిబద్ధత విధులు జీరో యాక్సిడెంట్ డెత్ లక్ష్యాన్ని సాధించారు.

- డ్రంక్ అండ్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నగర శివారు నుంచి నగరంలోకి ఎంట్రీ అయ్యేవి, నగరం నుంచి బయటకు వెళ్లే రోడ్లన్నీ కవర్ అయ్యే లా, మద్యం బాబులు ఏ రూట్లలో ఎక్కువగా వెళ్తారు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ డ్రైవ్‌లను ఏర్పాటు చేశారు.
- అతి వేగంగా వాహనాలు వెళ్లకుండా రోడ్లపై బారీకేడ్లు ఏర్పాటు చేశారు. జుబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాలతో పాటు కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.
- ట్యాంక్‌బండ్ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి వాహనాలు అర్ధరాత్రి హాల్‌చల్ చేయకుండా కట్టడి చేశారు. తెల్లవారుజాము వరకు ఫ్లైఓవర్లను మూసివేశారు.
- వారం రోజుల నుంచే మీడియా, సోషల్‌మీడియా, ట్రాఫిక్ పోలీసు డిజిటల్ బోర్డులు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా అప్రమత్తం చేశారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరుగవు



ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చు. నిబంధనలు పాటించడంలో నగర పౌరులు చాలామంది ముందుంటున్నారు. వాహనదారుల మైండ్‌సెట్‌లో మార్పు వస్తున్నది. దాదాపు 95 శాతం మంది రూల్స్‌ను పాటిస్తున్నారు. వంద శాతం రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరగడానికి అవకాశముండదు. గత ఏడాది రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో సక్సెస్ సాధించాం. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ముందుకు వెళ్తున్నాం. అందు కు 31వ తేదీ రాత్రి నుంచే ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి భారీగా కేసులు నమోదు చేశాం.

– డాక్టర్ వి.రవీందర్, ట్రాఫిక్ జాయింట్ సీపీ

మత్తులో డ్రైవింగ్‌ను సహించం



మద్యం తాగి వాహనాలను నడిపించడాన్ని తీవ్ర నేరంగా పరిగణిస్తున్నాం. ఈ నేరంపై సహించేది లేదని పట్టుబడిన వారిపై ఖచ్చితంగా కేసు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించాం. ముందస్తుగా ప్రణాళికను రూపొందించి రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకు న్నాం. రోడ్డు ప్రమాదాలు జరిగే స్పాట్‌లను పలుమార్లు అధ్యయనం చేసి వాటిని గుర్తించి.. 28 చోట్ల ఎస్ కర్వ్‌లను ఏర్పాటు చేశాం. ఒక్క వాహనాన్ని కూడా వదలకుండా తనిఖీ చేసేందుకు పాయింట్లను ఏర్పాటు చేసుకున్నాం. దాదాపు 10 వేలకు పైగా వాహనాలను తనిఖీ చేసి 234 మంది మందుబాబులపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశాం.

– మహేష్ భగవత్, రాచకొండ పోలీసు కమిషనర్

తాగితే దొరికిపోతామనే భయం వచ్చింది..



మూడు రోజుల ముందు నుంచే 30 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపట్టాం. ప్రతి వాహనాన్ని తనిఖీ చేశాం. డిసెంబర్ 31న రాత్రి 9 నుంచి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, ఏఆర్ ఇంకా మిగతా విభాగాలకు చెందిన దాదాపు 1500 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు. నేను స్వయంగా నాలుగు వాహనాల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాను. దాదాపు 584 కేసులను నమోదు చేసి .. వాహనాలను సీజ్ చే శాం. ఈ ఏడాదిలో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై చాలా సీరియస్‌గా ఉంటాం. దాదాపు 13 వేల వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌ల ద్వారా డీడీ పరీక్షలు చేపట్టాం.

– సందీప్ శాండిల్య, సైబరాబాద్ పోలీసు కమిషనర్

కర్ణాటక కొల్లూర్ నుంచి గుట్కాలు రవాణా

ఇద్దరు అరెస్టు.. కోటి రూపాయల విలువచేసే గుట్కాలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పద్మజ

శంషాబాద్ రూరల్ : గుట్కా సంచులను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శంషాబాద్ రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కోటి రూపాయల విలువచేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ పద్మజ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాకు చెందిన డ్రైవర్ వడ్డెర గాంధారి, క్లీనర్ నాగరాజులు కర్ణాటక కొల్లూర్ నుంచి డీసీఎం (ఏపీ02టీసీ 6933)లో గుట్కాలను తెలంగాణ గోదావరిఖని తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ , శంషాబాద్ రూరల్ పోలీసులు కలిసి డిసెంబర్ 31న రాత్రి బెంగుళూర్- హైదరాబాద్ జాతీయ రహదారి శంషాబాద్ మండలం తొండుపల్లి టోల్‌గేట్ వద్ద

డీసీఎంను తనిఖీ చేశారు. కోటి రూపాయల విలువచేసే 230 గుట్కా సంచులను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ గాంధారి గతంలో ఇదే కేసులో ప్రకాశం జిల్లా అద్దంకిలో అరెస్టు అయి జైలుకు వెళ్లాడని డీసీపీ తెలిపా రు. డీసీఎం యాజమాని నర్సింహరెడ్డి, గుట్కాలు తీసుకునే వ్యక్తి నాగరాజు, పూర్ణ, గుట్కాను రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఓటీ అడిషినల్ డీసీపీ రాయనంద్‌రెడ్డి, శంషాబాద్ ఏసీపీ ఆశోక్ కుమార్, రూరల్ సీఐ కృష్ణప్రసాద్, ఎస్ఐ హైమ్మాద్‌పాషాలు ఉన్నారు.

రాచకొండ కమిషనరేట్‌లో ఇక ప్రతీ పీఎస్‌కు అదనపు ఇన్‌స్పెక్టర్

శాంతి భద్రతలు, నేరనియంత్రణపై పట్టుబిగించనున్న కాప్స్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అదనపు ఇన్‌స్పెక్టర్లు రానున్నారు. ఇటీవల ఎస్ఐల నుంచి ఇన్‌స్పెక్టర్లుగా పదోదొన్నతి పొందిన 36 మందిని రాచకొండ పోలీసు కమిషనరేట్‌కు కేటాయించారు. దీంతో 44 శాంతి భద్రతల పోలీసు స్టేషన్లతో పాటు ఇతర విభాగాలకు ఈ ఇన్‌స్పెక్టర్లను కేటాయించనున్నారు. దీని ద్వారా నేర నియంత్రణపై నిఘా పెంచడంతో పాటు శాంతి భద్రతల నిర్వహణ, ప్రజల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, నేరాల అప్రమత్తతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ఇన్‌స్పెక్టర్ల విధులను ఉపయోగించనున్నారు. అదే విధంగా విస్తీర్ణం పెద్దగా ఉండే పోలీసు స్టేషన్‌ల కు వీరిని అదనపు ఇన్‌స్పెక్టర్లుగా, మరికొన్ని పీఎస్‌లలో డీఐ(డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌లు)గా వస్తుండడంతో అధికారుల విజుబులిటీ పెరగనుంది. ఈ ఇన్‌స్పెక్టర్‌ల సేవల కారణంగా చాలా వరకు పేరుకుపోయిన పెండింగ్ కేసులు, ఇతర అంశాలు ఇక నుంచి సులభంగా పరిష్కారం కానున్నాయి. పదోన్నతి పొందిన సీఐలకు ఇప్పటికే సీపీ మహేష్ భగవత్ వారు విధుల్లో వ్యవహరించాల్సిన అంశాలపై సూచనలు చేశారు. విస్తీర్ణంలో దేశంలో అతిపెద్ద పోలీసు స్టేషన్‌గా పేరొందిన రాచకొండ కమిషనరేట్‌లో ఇప్పుడు సీఐ స్థాయిల అధికారులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండనున్నారు.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ర్టాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ర్టాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ర్టాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు ఛైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
 1) క్యాబినెట్ మంత్రులు
 2) డిప్యూటీ మంత్రులు
 3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
 1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
 2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమై నదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాం గం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా ఛైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
 1) ఫిబ్రవరి-మార్చి – బడ్జెట్ సమావేశాలు
 2) నవంబర్-డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
 3) జూలై-ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజే స్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ట సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్టంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్ద రిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
 1) భారత పౌరుడై ఉండాలి.
 2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
 3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
 1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



 2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
 3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
 1) భారత పౌరుడై ఉండాలి.
 2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
 3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
 4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచే స్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబ డతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టి వేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
 1) భారత పౌరుడై ఉండాలి.
 2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
 3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
 1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
 2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
 3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమై నది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమి స్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సల హాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
 1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
 2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
 3) శాసనసభను రద్దుచేయడం
 4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
 1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
 2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనసంబంధ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
 1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయి దా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
 2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామి నేట్ చేస్తాడు.


5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
 1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
 3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ర్టానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
 1) భారత పౌరుడై ఉండాలి.

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



 2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
 3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
 4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ర్టాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
 1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
 2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
 3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హ తలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
 1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
 2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
 3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
 4) 1/12వ వంతు పట్టభద్రులు
 5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధి కారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబి తాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధి కారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
 ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
 ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరిం చారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
 ఉదా: అంతరిక్ష యానం.

ఇబ్రహీంపట్నం

రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

మంచాల : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నదని టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మార సురేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆరుట్లలో ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను అందజేస్తున్నందున ఓ పొలం వద్ద బోరుమోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఆదుకోవడంలో ముందుందన్నారు. వ్యవసాయానికి 24గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు చిందం రఘుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు చిందం జంగయ్య, వార్డుమెంబర్ మంకు వినోద్, టీఆర్ఎస్ నాయకులు అంతటి రాజుగౌడ్, పున్నం రాము, రావుల చంద్రయ్య, సాతిరి వెంకటేశ్, ఆర్ల రవీందర్, పెంటయ్య, చీమల నర్సింహ, శ్రీశైలం, చిందం సైదులు, బాషా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు ఆసరా

- ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి



సీఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్ : పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్‌కు మంగళవారం సీఎం సహాయనిధి కింద మంజూరైన రూ.34వేల చెక్కును నగరంలోని తన నివాసంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఎన్నో పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పోల్కంపల్లి టీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కును అందజేత

మంచాల: మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన జంగయ్యకు సీఎం సహాయనిధి చెక్కును మంగళవారం ఎంపీ బూర నర్సయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం చేసుకోవడానికి పేదలకు



జంగయ్యకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్

ఎంతో గడ్డుకాలంగా ఉండేదని నేడు సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు పాలకూర జానయ్యగౌడ్, నాయకులు వెంకటేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

- ఎంపీపీ నిరంజన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం: గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్: గ్రామాలను స్వచ్ఛ, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కృషి చేయాలని ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కప్పాడులో మంగళవారం సర్పంచ్ బూడిద కరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకున్నప్పుడే ఎలాంటి వ్యాధులు దరిచేరవని చెప్పారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో సమస్యల ఏకరువు



ఆదిబట్ల గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజు

ఆదిబట్ల: ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలపై ఏకరువు పెట్టారు. ఆదిబట్ల గ్రామంలో కరెంటు సమస్యపై సర్పంచ్ భూపతిగల్ల రాజు, ఉప సర్పంచ్ పల్లె గోపాల్ గౌడ్ విద్యుత్ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయని, రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. పోచారంలో సర్పంచ్ కందికంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు అందించాలని చర్చించారు. కొంగరకలాన్ గ్రామంలో గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు కాకి రవీందర్, లక్ష్మీపతిగౌడ్, ఒగ్గు శేఖర్, గ్రామ కార్యదర్శి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంగల్‌పల్లిలో సర్పంచ్ కీలు కత్తి అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది.

మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన టీఆర్ఎస్ నాయకులు



మంత్రి మహేందర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ రమేశ్‌గౌడ్ తదితరులు

యాచారం : రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని టీఆర్ఎస్ మండల నాయకులు జడ్పీటీసీ రమేశ్‌గౌడ్ సమక్షంలో మంగళవారం కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అచ్చన మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి తలారి మల్లేశ్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలతో వయోవృద్ధులకు మేలు : ఎంపీపీ



వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ హరిత, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి

హయత్‌నగర్: రాష్ట్రీయ వయోశ్రీ యోజన ద్వారా హయత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వయోవృద్ధుల అసెస్మెంట్ క్యాంప్‌కు ఎంపీపీ గుండ్లపల్లి హరితగౌడ్ హాజరయ్యారు. ఈ శిబిరంలో వయోవృద్ధులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు, డించర్స్, క్రూచెస్, వీల్ చైర్స్, వాకర్స్, ట్రిపోడ్, వాకింగ్ స్టిక్స్, చెవి యంత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి పరికరాలు అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల వృద్ధులకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ ఇరిగి చిత్తారి, నాయకులు కృష్ణారెడ్డి, రాములు, వైద్య సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

దండుమైలారంలో గాలికుంటు నివారణ టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారులు

ఇబ్రహీంపట్నంరూరల్ : రైతులు పాడిపశువులకు గాలికుంటు నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఇబ్రహీంపట్నం పశువైద్యాధికారి సురేశ్‌బాబు అన్నారు. మండల పరిధిలోని దండుమైలారంలో మంగళవారం 650గొర్రెలు, 458ఆవులకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా సురేశ్‌బాబు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని మూగజీవాలకు పాడిరైతులు తప్పనిసరిగా ప్రభుత్వం ఉచితంగా పంపిణీచేస్తున్న వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రోషిందర్, వనజవల్లి, చైతన్య, జగన్, ప్రవీణ్ సత్యనారాయణ తదితరులున్నారు.

నందివనపర్తిలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎంకెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తదితరులు

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో సర్పంచ్ రాజునాయక్ ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప మాలధారులు శ్రద్ధతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంకెఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అచ్చన మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి తలారి మల్లేశ్, జ్ఞానసరస్వతి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సదావెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతి



కిష్టయ్య మృతదేహం వద్ద డీఈ శ్యాంప్రసాద్, ప్రజాప్రతినిధులు

మంచాల: విద్యుదాఘాతానికి తాపీ మేస్త్రీ మృతిచెందిన సంఘటన మంచాల పోలీసుస్టేషన్ పరిధిలోని చిత్తాపూర్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని తిప్పాయిగూడకు చెందిన నౌసు కిష్టయ్య(38)వృత్తిరీత్యా తాపీ మేస్త్రీ, అయితే, మంగళవారం ఉదయం మండలంలోని చిత్తాపూర్ గ్రామానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కిష్టయ్యను పిలిపించి భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులు చెప్పాడు. కిష్టయ్య ఆ పనులు చేస్తున్న క్రమంలో మధ్యాహ్నం 12గంటల సమయంలో పక్కనున్న విద్యుత్ స్తంభం వైర్లు ఊడి అతడిపై పడ్డాయి. దీంతో అతడు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆపివేశారు. సర్పంచ్ సత్తయ్య సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. గ్రామస్తులు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కిష్టయ్య మృతిచెందాడని రోడ్డుపై శవాన్ని ఉంచి ధర్నా నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, ఆదిబట్ల పోలీసుస్టేషన్ల పోలీసులు అక్కడకు చేరుకున్నారు. దీంతో స్థానిక పోలీసులు విద్యుత్ శాఖ డీఈ శ్యాంప్రసాద్‌ను అక్కడకు పిలిపించారు. దీంతో డీఈ బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని హామీ ఇచ్చారు. భూగర్భడ్రైనేజీ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కూడా రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్, వైస్‌ఎంపీపీ దన్నె బాషయ్య, చిత్తాపూర్ సర్పంచ్ సత్తయ్యలతోపాటు టీఆర్ఎస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, ఏర్పుల చంద్రయ్య, నాగరాజు, మొగిలి వెంకటేశ్, బుస్సుపల్లారెడ్డి, జంబుల కిషన్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చీరాల రమేశ్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.



నూతన సంవత్సరం సందర్భంగా పెద్దఅంబర్‌పేట నగర పంచాయతీ కమిషనర్ జగన్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఈదమ్మల బలరాం, జోర్క రాము తదితరులు ఉన్నారు.

-పెద్దఅంబర్‌పేట

చేవెళ్ల
ntnews.com ntrangareddy.com

గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

★ సీతారాంపూర్ సర్పంచ్ మాధవి



సీతారాంపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

షాబాద్: గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని సీతారాంపూర్ సర్పంచ్ డప్పు మాధవి అన్నారు. మంగళవారం సీతారాంపూర్ గ్రామంలో రూ.5లక్షల జిల్లా పరిషత్తు నిధులతో వార్డు సభ్యులతో కలిసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తానని తెలిపారు. మురుగుకాల్వలు, వీధీ దీపాలు, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అన్ని కాలనీల్లో సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిపన్నులు చెల్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు డాక్టర్ రాజు, ఏకాంబర్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం కోరం లేక వాయిదాపడింది. ఉదయం 11 గంటలకు జరుగవలసిన సమావేశానికి మండల అధికారులు ఎంపీడీఓ రాధ, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ చిన్న నర్సింహులు, జడ్పీటీసీ కళావతి వచ్చినా.. ఎంపీటీసీ సభ్యులు ఒంటిగంట వరకు కూడా రాకపోవడంతో ఎండీడీఓ రాధ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బుధవారం కూడా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని.. ఆ రోజు కూడా ఎంపీటీసీలు రాకపోతే సమావేశాన్ని నెల తర్వాత ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాగా అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. మోకిల, సింగాపురం, ఆలంఖాన్‌గూడ, కొండకల్, కొత్తపల్లి గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీటీసీలు అశోక్‌కుమార్, రాములు, జ్యోతి సమావేశానికి హాజరైనా వారు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టలేదు. కాగా ఈ నెల 11న జనవాడ ఎంపీటీసీ బై ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఇది కూడా సభ్యులు సమావేశానికి హాజరుకాకపోవడానికి కారణమయ్యింది.

ఎంపీటీసీ ఎన్నికకు 4 నామినేషన్లు

శంకర్‌పల్లి: ఈ నెల 11న జనవాడ గ్రామ ఎంపీటీసీ ఉప ఎన్నికలకు టీడీపీ తరపున జి.చరణ్‌సింగ్ మంగళవారం శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి జగన్‌రెడ్డికి నామినేషన్ అందజేశారు. ఈ రోజుతో నామినేషన్ల గడువు పూర్తయిందని.. ఇప్పటివరకు ఒక ఇండిపెండెంట్ అభ్యర్థితోపాటు టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని జగన్‌రెడ్డి తెలిపారు. 3న నామినేషన్ల పరిశీలన, 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

50 శాతం రాయితీపై ఎస్సీ రైతులకు తైవాన్ పంపుల పంపిణీ

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలంలోని ఎస్సీ రైతులకు 50 శాతం రాయితీపై తైవాన్ పంపు, టార్పాలిన్, వర్మి బిట్లు అందిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి నర్సింహులు మంగళవారం విలేకరులతో తెలిపారు. రైతులు తమ పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఒక పాస్ ఫొటో వెంట తీసుకొని ఉద్యాన శాఖ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 8374449829ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

పశువుల పెంపకంలో సంరక్షణ చర్యలు తప్పనిసరి



మొయినాబాద్: సురంగల్‌లో పశువులను పరిశీలిస్తున్న ఏడీ మధుసూదన్

మొయినాబాద్: రైతులు పశుపోషణలో తగు జాగ్రత్తలు తీసుకుంటే పశువులు ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని పశుసంవర్ధక శాఖ చేవెళ్ల ఏడీ మధుసూదన్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో టీకాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పశువులకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. పశువుల పెంపకంలో రైతులు సంరక్షణ చర్యలు తీసుకుంటే ఆర్థికంగా ఎదుగడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. పశువులకు వైద్యసేవలు అందించడానికి పశువైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. ప్రభుత్వం పశువుల కోసం పశుగ్రాసం విత్తనాలను రాయితీపై ఇస్తున్నదని.. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఆర్థికంగా ఎదుగాలనే ఆలోచనతో ప్రభుత్వం రాయితీపై పాడిగేదెలను పంపిణీ చేసిందని చెప్పారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి బిజియాదేవి పాల్గొన్నారు.

★ కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం

ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

షాబాద్: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ మండల పశువైద్యాధికారి డాక్టర్ కార్తీక్ అన్నారు. మంగళవారం షాబాద్ మండలం ఏట్లఎర్రవల్లి, కేశవగూడ, నాగరకుంట, కేశారం, బొబ్బిలిగామ తదితర గ్రామాల్లో పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున టీకాలు వేయించాలని సూచించారు. మూడు నెలల పైబడిన లేగదూడలకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలని సూచించారు. ప్రభుత్వం ఏడాదిలో రెండు విడుతలుగా టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ వ్యాధి రాకముందే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పార్వతమ్మ, వెంకట్‌యాదవ్, శివకుమార్, లక్ష్మమ్మ, దేవేందర్‌రెడ్డి, వైద్యసిబ్బంది సంపత్, శ్రీను, విజయ్ ఉన్నారు.



షాబాద్: ఏట్లఎర్రవల్లిలో పశువుకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

రైతు సమస్యలపై అధ్యయనం

★ పశుసంవర్ధకశాఖ కార్యాలయాన్ని సందర్శించిన ఉద్యాన విద్యార్థుల బృందం

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: వనపర్తి జిల్లాకు చెందిన ఉద్యాన శాఖ బీఎస్సీ చదువుతున్న విద్యార్థినులు పలువురు మంగళవారం చేవెళ్లలో ఉన్న పశుసంవర్ధక శాఖ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ పశుసంవర్ధక శాఖ ఏడీఏ మధుసూదన్‌తో కలిసి పశువులకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రైతుల సమస్యలను అధ్యయనం చేసేందుకు వచ్చిన విద్యార్థినులు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం.. వనవర్తి జిల్లాకు చెందిన ఏడుగురు బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు 4 రోజుల క్రితం చేవెళ్ల మండల పల్గుట్ట గ్రామంలో 3 నెలల ప్రాజెక్టు నిమిత్తం గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో రైతులు పండిస్తున్న క్యారెట్, బీట్‌రూట్, చామంతి, పత్తి, కలబంద, టమాట తదితర పంటలను పరిశీలించి రైతులను సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పించారు. శనివారం గ్రామంలో గ్రామ ముఖచిత్రం, ముగ్గులు వేశారు. రైతులకు అవసరమైన అన్ని రకాల సమాచారం సబ్సిడీలు, సాగు పద్ధతి, పురుగు మందులు, భూసార పరీక్షలు, సస్యరక్షణ చర్యలు, పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్వాతి, మౌనిక, రవళి, చిట్టి, ఐశ్వర్య, అఖిల, పూజిత ఉన్నారు.



చేవెళ్ల పశుసంవర్ధక శాఖ డివిజన్ కార్యాలయంలో ఏడీఏ మధుసూదన్‌తో మాట్లాడుతున్న విద్యార్థినులు



నగరంలోని మంత్రి మహేందర్‌రెడ్డి గృహంలో మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న శంకర్‌పల్లి సర్పంచ్ శ్రీధర్, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

నేడు షాబాద్‌లో సావిత్రీబాయిపూలే విగ్రహావిష్కరణ

షాబాద్ : షాబాద్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 11 గంటలకు సావిత్రిబాయిపూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టఫ్ రాష్ట్ర కార్యదర్శి పామెన భీంభరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి, టఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, మరికొంతమంది వక్తలు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

'నిస్సహాయులకు ఇంటి వద్దే పింఛన్ ఇవ్వాలి'

శంకర్‌పల్లి: బయోమెట్రిక్ మిషన్లు సరిగా పనిచేయకపోవడంతో నిస్సహాయులైన పింఛన్‌దారులకు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్‌కుమార్(సతీష్) చొరవ తీసుకొని పింఛన్లు ఇప్పించిన సంఘటన మంగళవారం శంకర్‌పల్లి పోస్టాఫీస్‌లో జరిగింది. మూడు రోజులుగా బయోమెట్రిక్ మిషన్లు సరిగా పనిచేయకపోవడంతో పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా కొందరికి ఆధార్ ఫింగర్ ప్రింట్స్ సరిగా పడకపోవడంతో అధికారులు కలెక్టర్ ఆదేశాలున్నాయని వారికి ఇవ్వలేకపోయారు. దీంతో నరేష్‌కుమార్ పింఛన్‌దారులను ఎంపీడీఓ కార్యాలయానికి తీసుకెళ్లి వారి పరిస్థితులను ఎంపీడీఓ రాధకు వివరించగా.. ఆమె వెంటనే ఈఓకు ఫోన్ చేసి పింఛన్ అందనివారికి పింఛన్లు ఇప్పించాలని ఆదేశించడంతో ఈఓ రాములు దగ్గరుండి వారికి పింఛన్లు అందేలా సహకరించారు. ఇందులో కొందరు రెండు నెలలు దాటినవారు కూడా ఉండడంతో వారు ఊరట చెందారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలు

షాద్‌నగర్‌టౌన్: షాద్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం కల్యాణ మండపంలో మంగళవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగ్ అధ్యక్షురాలు సరస్వతి ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్ర పురాణ ప్రవచనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ప్రవచనాలతోపాటు ఆర్యవైశ్యుల ఆవిర్భావ విశిష్టతను బెంగుళూరుకు చెందిన వేమ సుబ్రమణ్యాం వివరించడం జరిగిందన్నారు. అనంతరం పోలమడ సత్యదీప అమ్మవారి జీవిత చరిత్రపై గానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ మహాసభ సభ్యులు శారద, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, రంగయ్య, శంకర్, శ్యాంప్రసాద్, లక్ష్మయ్య, రాంమోహన్, రంగయ్య పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యతను గుర్తించాలి

క్రీడ కృషి వికాస్ యోజన కేంద్రం శాస్త్రవేత్త శ్రీకృష్ణ

చేవెళ్ల, నమస్తే తెలంగాణ: రసాయన ఎరువుల వల్ల కలిగే నష్టాలు, సేంద్రియ ఎరువుల వల్ల కలిగే లాభాలను గుర్తించాలని కృషి వికాస్ యోజన కేంద్రం శాస్త్రవేత్త శ్రీకృష్ణ, మండల వ్యవసాయాధికారి తులసి సూచించారు. మంగళవారం పామెన గ్రామంలో రైతులకు పరంపరాగత్ కృషి వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న వ్యవసాయ పద్ధతులు పట్టించుకోకూడదన్నారు. సేంద్రియ ఎరువుల పైనే దృష్టి పెట్టాలన్నారు. వివిధ రకాల(సీతాఫలం, వావిలాకు, మునగ, కానుగ, వేప, తులసి తదితర) ఆకుల కాషాయం, వేపనూనె, ఇతర నూనెల(ఆముదం, కానుగ) వాడకం, పంటల ఎరలు, పసుపు పచ్చని ఎరలు, ఫిరమోన్ ఎరలు, కాంతి ఎరలు, జీవన ఎరువుల వాడకం తదితర విషయాలను రైతులకు సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేలా డ్రిప్ పద్ధతిలో నీరు, యాజమాన్యం, భూసారాన్ని పరిరక్షించడం, పంటల ఆరోగ్యాన్ని కాపాడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.అంతర పంటలు, ఎర పంటలు, బోర్డర్ పంటలు, వానపాముల ద్వారా ఎరువుల తయారీ తదితర వాటి ద్వారా సాగు విధానంలో మార్పులు తీసుకురావాలన్నారు.



షాబాద్: రైతు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీకృష్ణ

సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలి

షాబాద్: రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీకృష్ణ, విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పోలారం గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి సంయుక్తతో కలిసి రైతులకు పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వానపాముల ద్వారా ఎరువుల తయారీ విధానం, డ్రిప్ ద్వారా పంటలకు ఎరువులు అందించడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు వివరించారు. రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని అలవాటు చేసుకుని తక్కువ పెట్టుబడితో ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చని చెప్పారు. దీంతో భూసారాన్ని కూడా కాపాడుకొని ఎక్కువ దిగుబడులు పొందవచ్చని స్పష్టం చేశారు.



హెరిటేజ్ వాక్

కృష్ణాకృతి వేడుకల్లో భాగంగా జనవరి 6న పాతబస్తీలో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తున్నారు. చార్మినార్ నుంచి ఈ వాక్ బయలుదేరుతుంది. 7న మరో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తారు. చిరాన్‌ఫోర్ట్ ప్యాలెస్ (బషీర్‌బాగ్) నుంచి ఈ వాక్ ప్రారంభమవుతుంది.

సృజనోత్సవం

రేపటి నుంచి కృష్ణాకృతి ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్టివల్


పలు వేదికలపై చిత్ర, సంగీత, నృత్య వేడుకలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ నగరంలో కళాప్రియులను అలరించే వేడుక కృష్ణాకృతి. అద్భుత చిత్రాల ప్రదర్శన, అలరించే నృత్యాలు, ఆనందపరవశులను జేసే సంగీతం, వారసత్వ వైభవాన్ని గుర్తుచేసే హెరిటేజ్ వాక్, సినిమా షోలు, సాంస్కృతిక చర్చలు నిర్వహించే కళోత్సవం ఇది. హైదరాబాద్ నగరంలో ఏటా నిర్వహించే ప్రధానమైన సాంస్కృతిక వేడుకల్లో ఇది ఒకటి. హ్యాపీ న్యూ ఇయర్ సంబురాలు ముగియగానే వస్తున్న ఈ సంబురం ఏడాదంతా సాంస్కృతిక సంబురాలతో కొనసాగాలంటూ మనల్ని అలరించబోతోంది.

కృష్ణాకృతి ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్టివల్ 2018 రేపటి నుంచి నాలుగు రోజులపాటే పలు వేదికలపై సమాంతరంగా సాంస్కృతిక సంబురాలు నిర్వహిస్తామని కళాకృతి ఆర్ట్ గ్యాలరీ తెలిపింది. కళాకృతి ఆర్ట్ గ్యాలరీ, లహోటీ ఫౌండేషన్ ఏటా నిర్వహిస్తున్నఈ ఫెస్టివల్ ఈ ఏడాది వేడుకను 4 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. రెండు వేదికలపై చిత్ర ప్రదర్శనలతోపాటు ఇతర సాంస్కృతిక ప్రద్శనలకు దేశ విదేశీ కళాకారుల్ని ఆహ్వానిస్తున్నది ఈ వేడుక. స్థానిక కళాభిమానులకు, కళాకారులకు ఇది అందివచ్చిన అవకాశం.

మ్యాపింగ్ ద సిటీ

చిత్రకారిణి నిర్మలా బిలుక నిర్వహణలో 'మ్యాపింగ్ ద సిటీ' చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ఫ్రాన్స్ సాంస్కృతిక కేంద్ర అలియంజ్ ఫ్రాంచైజ్ (రోడ్ నంబరు 3, బంజారాహిల్స్)లో నిర్వహిస్తారు. 4న ప్రారంభమైన ఈ ప్రదర్శన 7 వకు కొనసాగుతుంది. లినా విన్సెంట్ పర్యవేక్షణలో 'మ్యాపింగ్ ద ఫ్రాంటియర్స్' చిత్ర ప్రదర్శనను జర్మనీ సాంస్కృతిక కేంద్రం గోతె జంత్రం (రోడ్ నంబరు 3, బంజారాహిల్స్) లో నిర్వహిస్తారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో మరో చిత్ర ప్రదర్శనను ఈ వేడుకల్లో భాగంగా ప్రారంభిస్తారు.



జాజ్ హిలీన్



సంగీతోత్సవం

ఈ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న మ్యూజికల్ ఈవెంట్స్‌లో జాజ్ హిలీన్, నోకోలస్ విక్కారో, జూలియన్ బౌర్సిన్, ముఖ్తియార్ అలీ మొదలైన ప్రముఖ సంగీత కళాకారులు ప్రదర్శనలిస్తారు. ఇవే కాకుండా పలు వేదికలపై సినిమా స్క్రీనింగ్, వినోద రంగం, కళలకు సంబంధించిన వివిధ అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.

తొలి ఫలం

నేడే ఆరంభం

ఎస్ఆర్‌డీపీ మొదటి ప్రాజెక్టు అందుబాటులోకి..

అయ్యప్ప సొసైటీ వద్ద నేడు అండర్‌పాస్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద అండర్‌పాస్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం(ఎస్ఆర్‌డీపీ) తొలిదశ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అయ్యప్ప సొసైటీ జంక్షన్‌లో మొదటి అండర్‌పాస్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. దీంతోపాటు మిగిలిన ఏడు జంక్షన్లలో పనులు దశలవారీగా పూర్తిచేసి వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. అంతేకాకుండా ఎస్ఆర్‌డీపీ రెండో దశలో భాగంగా మరో రూ. 7వేల కోట్లతో ఆరు ప్రాజెక్టులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా సుమారు రూ. 22వేలకోట్లతో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటిదశలో ఎల్బీనగర్, కామినేని, చిలకలగూడ, బైరామల్‌గూడ, బయోడైవర్సిటీ, మైండ్ స్పేస్, అయ్యప్ప సొసైటీ, రాజీవ్‌గాంధీ విగ్రహం తదితర ఎనిమిది జంక్షన్లలో రూ. 896కోట్ల వ్యయంతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు/గ్రేడ్ సెపరేటర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంతోపాటు రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో అయ్యప్ప సొసైటీ జంక్షన్‌లో అండర్‌పాస్ ఇప్పటికే పూర్తికాగా, జనవరి మూడోతేదీన ప్రారంభించాలని నిర్ణయించారు. మిగిలిన జంక్షన్లలో మైండ్‌స్పేస్ వద్ద అండర్‌పాస్ వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తికానుండగా, జూన్‌లోగా అదే జంక్షన్‌లో ఫ్లైఓవర్‌ను సిద్ధంచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, కామినేని జంక్షన్ ఫ్లైఓవర్ సైతం జూన్‌లో పూర్తిచేయాలని, మార్చినాటికి చింతలకుంట అండర్‌పాస్‌ను సిద్ధంచేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగిస్తున్నారు.

గడువుకన్నా ముందే పూర్తి..

అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద అండర్‌పాస్ గడువుకన్నా ముందే పూర్తిచేయడం విశేషం. ఇలా ముందే పూర్తికావడం ఓ రికార్డుగా చెప్పుకోవచ్చు. అయ్యప్ప సొసైటీ మార్గంలో 220మీటర్లు, కొండాపూర్ వైపు 160మీటర్ల పొడవున నిర్మించిన ఈ అండర్‌పాస్ ఏడు మీటర్ల క్యారేజ్‌వే సహా మొత్తం 10మీటర్ల వెడల్పుతో ఉంది. కొండాపూర్ నుంచి అయ్యప్ప సొసైటీ మార్గంలో రెండులేన్లుగా దీన్ని నిర్మించారు. మేయర్ బొంతు రామ్మోహన్ ప్రత్యేక శ్రద్ధతో పలుమార్లు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషిచేశారు. ఆగస్టు 8, 2016న పనులు ప్రారంభించగా మార్చి 2018కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టుకు అడ్డుగా ఉన్న విద్యుత్ కేబుళ్లను గత ఏడాది మే మాసంలో తొలగించాల్సి ఉన్నప్పటికీ సుమారు ఐదు నెలలు ఆలస్యంగా, అంటే అక్టోబర్‌లో వాటిని తొలగించారు. అంతేకాదు వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు పది రోజులపాటు పనులకు అంతరాయం ఏర్పడింది. అయినా నాలుగు నెలల ముందుగానే పనులు పూర్తిచేసినట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి తెలిపారు. అయ్యప్ప జంక్షన్ మార్గంలో ప్రస్తుతం గంటకు 8656 వాహనాలు ప్రయాణిస్తుండగా, 2035నాటికి వాటి సంఖ్య 18965కు చేరుతుందని అంచనా. అండర్‌పాస్ నిర్మాణంతో అయ్యప్ప సొసైటీ-కొండాపూర్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే ఆస్కారముంది. భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని దీన్ని డిజైన్ చేయడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు చాలావరకు తగ్గిపోయే వీలుంది.

అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ విశేషాలు..

- అండర్‌పాస్ పొడవు- **450** మీ.
- ఇందులో క్లోజ్డ్ బాక్స్ పొడవు- **70** మీ.
- ఓపెన్ బాక్స్ అప్రోచ్ పొడవు- **220**(అయ్యప్ప సొసైటీ వైపు)
- ఓపెన్ బాక్స్ అప్రోచ్ పొడవు-**160**(కొండాపూర్ వైపు)
- అండర్‌పాస్ వెడల్పు-**10**(క్యారేజ్ వే 7మీటర్లు)
- అండర్‌పాస్ వర్టికల్ క్లియరెన్స్- **5.5**
- ఒకేవైపు రెండు లేన్ల మార్గం(కొండాపూర్-అయ్యప్పసొసైటీ)
- **2015**లో అంచనా ప్రకారం రద్దీవేళల్లో ట్రాఫిక్ ప్రతి గంటకు-**8656**(వాహనాలు)
- **2035**నాటికి పెరగనున్న వాహనాల సంఖ్య సుమారు- **18965**
- ప్రాజెక్టు వ్యయం- **11.84**కోట్లు
- పనులు మొదలైన తేదీ- **25-08-2016**

డిసెంబర్‌నాటికి మొదటిదశ ప్రాజెక్టు పూర్తి..

- అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ పూర్తి, బుధవారం ప్రారంభం
- మార్చినాటికి మైండ్‌స్పేస్ జంక్షన్‌లో అండర్ పాస్
- మైండ్ స్పేస్ జంక్షన్‌లో వచ్చే ఏడాది జూన్‌నాటికి ఫ్లైఓవర్
- జూన్‌నాటికి కామినేని జంక్షన్ ఫ్లైఓవర్
- మార్చి లేక ఏప్రిల్ నాటికి చింతలకుంట అండర్‌పాస్
- డిసెంబర్‌లో రాజీవ్‌గాంధీ జంక్షన్ ఫ్లైఓవర్
- డిసెంబర్‌లో ఎల్బీనగర్ ఫ్లైఓవర్
- ఎల్బీనగర్ అండర్‌పాస్ మాత్రం 2019జూన్‌లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


ఎస్ఆర్‌డీపీ రెండోదశలో 7707కోట్లతో మరో ఆరు..

- రూ.**150**కోట్ల వ్యయంతో జూబ్లీహిల్స్ రోడ్ నెం-**45**-దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిని కలిపే ఎలివేటెడ్ కారిడార్
- షేక్‌పేట్‌లో సెవెన్ టూంబ్స్ జంక్షన్, ఫిల్మ్‌నగర్ జంక్షన్, ఓయూ కాలనీ జంక్షన్, విస్పర్ వ్యాలీ జంక్షన్ తదితర జంక్షన్లమీదుగా రూ. **333.55**కోట్లతో ఆరు లేన్ల టూవే ఫ్లైఓవర్ నిర్మాణం
- రూ. **263.09**కోట్లతో బొటానికల్ గార్డెన్, కొత్తగూడ, కొండాపూర్ తదితర జంక్షన్లలో గ్రేడ్ సెపరేటర్లు
- రూ. **63**కోట్లతో ఒవైసీ హాస్పిటల్ జంక్షన్‌లో ఫ్లైఓవర్
- రూ. **436**కోట్లతో కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగా, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కారణంగా పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం కేసు పరిష్కారం కావడంతో నేల పరీక్షలు కొనసాగుతున్నాయి
- రూ. **225** కోట్లతో సైబర్ టవర్స్ వద్ద గ్రేడ్ సెపరేటర్
- మొత్తం రూ. **7707**కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు.

రాష్ట్రపతి భవన్‌లో సందర్శకుల సందడి



బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో సందర్శకులు సందడి చేశారు. మంగళవారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు సాధారణ పౌరులకు అవకాశం కల్పిస్తూ.. నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. దీంతో నగరవాసులు పెద్ద ఎత్తున రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు,కార్పొరేటర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున నిలయానికి చేరుకొని భవనంలోని అందాలను వీక్షించారు. సొరంగమార్గం, నక్షత్రవాటిక, ఫౌంటెన్ల వద్ద విద్యార్థులు అడిపాడారు.
-కంటోన్మెంట్, (నమస్తే తెలంగాణ)





దేశంలోనే మేటి

నుమాయిష్

స్టాల్స్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్న పలు రాష్ట్రాల వ్యాపారులు

అబిడ్స్ నమస్తే తెలంగాణ : దేశంలోని పలు రాష్ట్రాలలో జరిగే ఎగ్జిబిషన్‌లతో పోలిస్తే నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా ప్రతీయేడాది వ్యాపారులు పెద్ద మొత్తంలో లాభాలను ఆర్జిస్తున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఏడాదికి ఒకసారి ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఐతే ఆ ప్రాంతాల్లో తక్కువ రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటుంది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను 46 రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య కూడా అధికంగా ఉంటున్నది. అందుకే ఈ ఎగ్జిబిషన్‌లో స్టాల్‌లను ఏర్పాటు చేయడం వలన లాభాలు అధికంగా ఉంటాయని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. బెంగళూరు, విజయవాడ, గోవా, లక్నో, చెన్నై, కోయంబత్తూరు, త్రివేండ్రం, కొచ్చిన్‌తో పాటు పలు ప్రధాన నగరాలలో ఎగ్జిబిషన్‌లను నిర్వహిస్తారని, ఐతే నగరంలో నిర్వహించే ఎగ్జిబిషన్‌కు ఎంతో ప్రఖ్యాతి ఉందని, అందుకే ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేశామని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఇక్కడే అధిక వ్యాపారం

నాంపల్లిలో నిర్వహించే ఎగ్జిబిషన్ ఘనంగా కొనసాగుతున్నది. ఇక్కడ నిర్వహించే ఎగ్జిబిషన్‌కు సందర్శకులు అధికంగా రావడంతో పాటు లాభాలు కూడా బాగా వస్తాయి. దేశంలోని పలు రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లలో మేము ప్రతీఏడాది స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నా ఈ ఎగ్జిబిషన్‌లో సందర్శకుల నుంచి వచ్చిన స్పందన ఎక్కడా కనిపించదు. ఇతర ఎగ్జిబిషన్‌లలో రెండు లక్షల రూపాయల వ్యాపారం చేస్తే ఇక్కడ దాదాపు ఇరవై నుంచి ముప్పై లక్షల వ్యాపారాన్ని చేస్తున్నాం. గత 42 సంవత్సరాలుగా ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నాం.
-సాహిల్, శ్రీనగర్, జమ్మూ కశ్మీర్ ఎస్‌ఏ షాల్స్ స్టాల్



వ్యాపారం బాగుంటుంది

దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లు కేవలం 10నుంచి 15 రోజుల పాటే కొనసాగుతాయి. గత సంవత్సరం నోట్ల రద్దు ప్రభావం కారణంగా వ్యాపారం మందకొడిగా సాగినా లాభాలను ఆర్జించాం. నగరంలోని నుమాయిష్ ద్వారా లాభాల ఎక్కువగా వస్తాయి.
-సంజయ్, బెంగుళూరు,న్యూ ఎరా హ్యాండ్లూమ్స్ స్టాల్



డ్రై ఫ్రూట్స్‌కు మంచి గిరాకీ

నుమాయిష్ ప్రారంభం నుంచి మా కుటుంబం డ్రై ఫ్రూట్స్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తూ వస్తున్నాం. ఎగ్జిబిషన్‌లో డ్రై ఫ్రూట్స్‌కు బాగా గిరాకీ ఉంటున్నది. నుమాయిష్ హైదరాబాద్‌కు తలమానికం. దేశంలో నిర్వహించే ఏ ఎగ్జిబిషన్‌లో లేని విధంగా నగరంలోని నుమాయిష్‌లో గిరాకీ అధికంగా ఉంటున్నది. కర్ణాటక,గుజరాత్,ఢిల్లీ,బెంగుళూరు తదితర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌ల కంటే ఇక్కడి నుమాయిష్ ఎంతో బాగుంటుంది.
-రయీజ్ మగ్దూం, మగ్దుమియాస్ కాశ్మీరి డ్రై ఫ్రూట్స్



చాలా బాగుంది

నుమాయిష్‌లో జమ్మూ ఉత్పత్తులతో స్టాల్‌ను ఏర్పాటు చేశాం. మా తండ్రి వారసత్వం తీసుకుని 1965 నుంచి ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేసి మంచి లాభాలను ఆర్జిస్తున్నాం. సౌకర్యాలు కూడా ఇక్కడే బాగుంటున్నాయి.
-సురేందర్ కోల్, కాశ్మీర్ ,కెనాడ్ హౌజ్







హెరిటేజ్ వాక్

కృష్ణాకృతి వేడుకల్లో భాగంగా జనవరి 6న పాతబస్తీలో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తున్నారు. చార్మినార్ నుంచి ఈ వాక్ బయలుదేరుతుంది. 7న మరో హెరిటేజ్ వాక్ నిర్వహిస్తారు. చిరాన్‌ఫోర్ట్ ప్యాలెస్ (బషీర్‌బాగ్) నుంచి ఈ వాక్ ప్రారంభమవుతుంది.

సృజనోత్సవం

రేపటి నుంచి కృష్ణాకృతి ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్టివల్


పలు వేదికలపై చిత్ర, సంగీత, నృత్య వేడుకలు

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ నగరంలో కళాప్రియులను అలరించే వేడుక కృష్ణాకృతి. అద్భుత చిత్రాల ప్రదర్శన, అలరించే నృత్యాలు, ఆనందపరవశులను జేసే సంగీతం, వారసత్వ వైభవాన్ని గుర్తుచేసే హెరిటేజ్ వాక్, సినిమా షోలు, సాంస్కృతిక చర్చలు నిర్వహించే కళోత్సవం ఇది. హైదరాబాద్ నగరంలో ఏటా నిర్వహించే ప్రధానమైన సాంస్కృతిక వేడుకల్లో ఇది ఒకటి. హ్యాపీ న్యూ ఇయర్ సంబురాలు ముగియగానే వస్తున్న ఈ సంబురం ఏడాదంతా సాంస్కృతిక సంబురాలతో కొనసాగాలంటూ మనల్ని అలరించబోతోంది.

కృష్ణాకృతి ఆర్ట్ అండ్ కల్చరల్ ఫెస్టివల్ 2018 రేపటి నుంచి నాలుగు రోజులపాటే పలు వేదికలపై సమాంతరంగా సాంస్కృతిక సంబురాలు నిర్వహిస్తామని కళాకృతి ఆర్ట్ గ్యాలరీ తెలిపింది. కళాకృతి ఆర్ట్ గ్యాలరీ, లహోటీ ఫౌండేషన్ ఏటా నిర్వహిస్తున్నఈ ఫెస్టివల్ ఈ ఏడాది వేడుకను 4 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపింది. రెండు వేదికలపై చిత్ర ప్రదర్శనలతోపాటు ఇతర సాంస్కృతిక ప్రద్శనలకు దేశ విదేశీ కళాకారుల్ని ఆహ్వానిస్తున్నది ఈ వేడుక. స్థానిక కళాభిమానులకు, కళాకారులకు ఇది అందివచ్చిన అవకాశం.

మ్యాపింగ్ ద సిటీ

చిత్రకారిణి నిర్మలా బిలుక నిర్వహణలో 'మ్యాపింగ్ ద సిటీ' చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ఫ్రాన్స్ సాంస్కృతిక కేంద్ర అలియంజ్ ఫ్రాంచైజ్ (రోడ్ నంబరు 3, బంజారాహిల్స్)లో నిర్వహిస్తారు. 4న ప్రారంభమైన ఈ ప్రదర్శన 7 వకు కొనసాగుతుంది. లినా విన్సెంట్ పర్యవేక్షణలో 'మ్యాపింగ్ ద ఫ్రాంటియర్స్' చిత్ర ప్రదర్శనను జర్మనీ సాంస్కృతిక కేంద్రం గోతె జంత్రం (రోడ్ నంబరు 3, బంజారాహిల్స్) లో నిర్వహిస్తారు. స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో మరో చిత్ర ప్రదర్శనను ఈ వేడుకల్లో భాగంగా ప్రారంభిస్తారు.





జాజ్ హిలీన్

సంగీతోత్సవం

ఈ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న మ్యూజికల్ ఈవెంట్స్‌లో జాజ్ హిలీన్, నోకోలస్ విక్కారో, జూలియన్ బౌర్సిన్, ముఖ్తియార్ అలీ మొదలైన ప్రముఖ సంగీత కళాకారులు ప్రదర్శనలిస్తారు. ఇవే కాకుండా పలు వేదికలపై సినిమా స్క్రీనింగ్, వినోద రంగం, కళలకు సంబంధించిన వివిధ అంశాలపై సదస్సులు నిర్వహిస్తారు.

తొలి ఫలం

నేడే ఆరంభం

ఎస్ఆర్‌డీపీ మొదటి ప్రాజెక్టు అందుబాటులోకి..

అయ్యప్ప సొసైటీ వద్ద నేడు అండర్‌పాస్ ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద అండర్‌పాస్

సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం(ఎస్ఆర్‌డీపీ) తొలిదశ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా అయ్యప్ప సొసైటీ జంక్షన్‌లో మొదటి అండర్‌పాస్‌ను బుధవారం మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. దీంతోపాటు మిగిలిన ఏడు జంక్షన్లలో పనులు దశలవారీగా పూర్తిచేసి వచ్చే ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధంచేశారు. అంతేకాకుండా ఎస్ఆర్‌డీపీ రెండో దశలో భాగంగా మరో రూ. 7వేల కోట్లతో ఆరు ప్రాజెక్టులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా సుమారు రూ. 22వేలకోట్లతో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటిదశలో ఎల్బీనగర్, కామినేని, చిలకలగూడ, బైరామల్‌గూడ, బయోడైవర్సిటీ, మైండ్‌స్పేస్, అయ్యప్ప సొసైటీ, రాజీవ్‌గాంధీ విగ్రహం తదితర ఎనిమిది జంక్షన్లలో రూ. 896కోట్ల వ్యయంతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు/గ్రేడ్ సెపరేటర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంతోపాటు రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో అయ్యప్ప సొసైటీ జంక్షన్‌లో అండర్‌పాస్ ఇప్పటికే పూర్తికాగా, జనవరి మూడోతేదీన ప్రారంభించాలని నిర్ణయించారు. మిగిలిన జంక్షన్లలో మైండ్‌స్పేస్ వద్ద అండర్‌పాస్ వచ్చే ఏడాది మార్చిలోగా పూర్తికానుండగా, జూన్‌లోగా అదే జంక్షన్‌లో ఫ్లైఓవర్‌ను సిద్ధంచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, కామినేని జంక్షన్ ఫ్లైఓవర్ సైతం జూన్‌లో పూర్తిచేయాలని, మార్చినాటికి చింతలకుంట అండర్‌పాస్‌ను సిద్ధంచేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగిస్తున్నారు.

గడువుకన్నా ముందే పూర్తి..

అయ్యప్ప సొసైటీ జంక్షన్ వద్ద అండర్‌పాస్ గడువుకన్నా ముందే పూర్తిచేయడం విశేషం. ఇలా ముందే పూర్తికావడం ఓ రికార్డుగా చెప్పుకోవచ్చు. అయ్యప్ప సొసైటీ మార్గంలో 220మీటర్లు, కొండాపూర్ వైపు 160మీటర్ల పొడవున నిర్మించిన ఈ అండర్‌పాస్ ఏడు మీటర్ల క్యారేజ్‌వే సహా మొత్తం 10మీటర్ల వెడల్పుతో ఉంది. కొండాపూర్ నుంచి అయ్యప్ప సొసైటీ మార్గంలో రెండులేన్లుగా దీన్ని నిర్మించారు. మేయర్ బొంతు రామ్మోహన్ ప్రత్యేక శ్రద్ధతో పలుమార్లు పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తయ్యేందుకు కృషిచేశారు. ఆగస్టు 8, 2016న పనులు ప్రారంభించగా మార్చి 2018కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టుకు అడ్డుగా ఉన్న విద్యుత్ కేబుళ్లను గత ఏడాది మే మాసంలో తొలగించాల్సి ఉన్నప్పటికీ సుమారు ఐదు నెలలు ఆలస్యంగా, అంటే అక్టోబర్‌లో వాటిని తొలగించారు. అంతేకాదు వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు పది రోజులపాటు పనులకు అంతరాయం ఏర్పడింది. అయినా నాలుగు నెలల ముందుగానే పనులు పూర్తిచేసినట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి. జనార్దన్‌రెడ్డి తెలిపారు. అయ్యప్ప జంక్షన్ మార్గంలో ప్రస్తుతం గంటకు 8656 వాహనాలు ప్రయాణిస్తుండగా, 2035నాటికి వాటి సంఖ్య 18965కు చేరుతుందని అంచనా. అండర్‌పాస్ నిర్మాణంతో అయ్యప్ప సొసైటీ-కొండాపూర్ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే ఆస్కారముంది. భవిష్యత్తు అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని దీన్ని డిజైన్ చేయడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు చాలావరకు తగ్గిపోయే వీలుంది.

అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ విశేషాలు..

- అండర్‌పాస్ పొడవు- **450** మీ.
- ఇందులో క్లోజ్డ్ బాక్స్ పొడవు- **70** మీ.
- ఓపెన్ బాక్స్ అప్రోచ్ పొడవు- **220**(అయ్యప్ప సొసైటీ వైపు)
- ఓపెన్ బాక్స్ అప్రోచ్ పొడవు-**160**(కొండాపూర్ వైపు)
- అండర్‌పాస్ వెడల్పు-**10**(క్యారేజ్ వే 7మీటర్లు)
- అండర్‌పాస్ వర్టికల్ క్లియరెన్స్- **5.5**
- ఒకేవైపు రెండు లేన్ల మార్గం(కొండాపూర్-అయ్యప్పసొసైటీ)
- **2015**లో అంచనా ప్రకారం రద్దీవేళల్లో ట్రాఫిక్ ప్రతి గంటకు-**8656**(వాహనాలు)
- **2035**నాటికి పెరగనున్న వాహనాల సంఖ్య సుమారు- **18965**
- ప్రాజెక్టు వ్యయం- **11.84**కోట్లు
- పనులు మొదలైన తేదీ- **25-08-2016**

డిసెంబర్‌నాటికి మొదటిదశ ప్రాజెక్టు పూర్తి..

- అయ్యప్ప సొసైటీ జంక్షన్ అండర్‌పాస్ పూర్తి, బుధవారం ప్రారంభం
- మార్చినాటికి మైండ్‌స్పేస్ జంక్షన్‌లో అండర్ పాస్
- మైండ్ స్పేస్ జంక్షన్‌లో వచ్చే ఏడాది జూన్‌నాటికి ఫ్లైఓవర్
- జూన్‌నాటికి కామినేని జంక్షన్ ఫ్లైఓవర్
- మార్చి లేక ఏప్రిల్ నాటికి చింతలకుంట అండర్‌పాస్
- డిసెంబర్‌లో రాజీవ్‌గాంధీ జంక్షన్ ఫ్లైఓవర్
- డిసెంబర్‌లో ఎల్బీనగర్ ఫ్లైఓవర్
- ఎల్బీనగర్ అండర్‌పాస్ మాత్రం 2019జూన్‌లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


ఎస్ఆర్‌డీపీ రెండోదశలో 7707కోట్లతో మరో ఆరు..

- రూ.**150**కోట్ల వ్యయంతో జూబ్లీహిల్స్ రోడ్ నెం-**45**-దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిని కలిపే ఎలివేటెడ్ కారిడార్
- షేక్‌పేట్‌లో సెవెన్ టూంబ్స్ జంక్షన్, ఫిల్మ్‌నగర్ జంక్షన్, ఓయూ కాలనీ జంక్షన్, విస్పర్ వ్యాలీ జంక్షన్ తదితర జంక్షన్లమీదుగా రూ. **333.55**కోట్లతో ఆరు లేన్ల టూవే ఫ్లైఓవర్ నిర్మాణం
- రూ. **263.09**కోట్లతో బొటానికల్ గార్డెన్, కొత్తగూడ, కొండాపూర్ తదితర జంక్షన్లలో గ్రేడ్ సెపరేటర్లు
- రూ. **63**కోట్లతో ఒవైసీ హాస్పిటల్ జంక్షన్‌లో ఫ్లైఓవర్
- రూ. **436**కోట్లతో కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగా, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కారణంగా పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం కేసు పరిష్కారం కావడంతో నేల పరీక్షలు కొనసాగుతున్నాయి
- రూ. **225** కోట్లతో సైబర్ టవర్స్ వద్ద గ్రేడ్ సెపరేటర్
- మొత్తం రూ. **7707**కోట్లతో ఈ పనులు చేపట్టనున్నారు.

రాష్ట్రపతి భవన్‌లో సందర్శకుల సందడి



బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో సందర్శకులు సందడి చేశారు. మంగళవారం నుంచి ఈ నెల 15వ తేదీ వరకు సాధారణ పౌరులకు అవకాశం కల్పిస్తూ.. నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. దీంతో నగరవాసులు పెద్ద ఎత్తున రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు,కార్పొరేటర్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున నిలయానికి చేరుకొని భవనంలోని అందాలను వీక్షించారు. సొరంగమార్గం, నక్షత్రవాటిక, ఫౌంటెన్ల వద్ద విద్యార్థులు అడిపాడారు.
-కంటోన్మెంట్,
(నమస్తే తెలంగాణ)





దేశంలోనే మేటి

నుమాయిష్

స్టాల్స్ ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్న పలు రాష్ట్రాల వ్యాపారులు

అబిడ్స్ నమస్తే తెలంగాణ : దేశంలోని పలు రాష్ట్రాలలో జరిగే ఎగ్జిబిషన్‌లతో పోలిస్తే నగరంలోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా ప్రతీయేడాది వ్యాపారులు పెద్ద మొత్తంలో లాభాలను ఆర్జిస్తున్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఏడాదికి ఒకసారి ఎగ్జిబిషన్ నిర్వహిస్తారు. ఐతే ఆ ప్రాంతాల్లో తక్కువ రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంటుంది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను 46 రోజుల పాటు నిర్వహించడంతో పాటు సందర్శకుల సంఖ్య కూడా అధికంగా ఉంటున్నది. అందుకే ఈ ఎగ్జిబిషన్‌లో స్టాల్‌లను ఏర్పాటు చేయడం వలన లాభాలు అధికంగా ఉంటాయని, దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఇక్కడికి రావడానికి ఆసక్తి చూపుతున్నారు. బెంగళూరు, విజయవాడ, గోవా, లక్నో, చెన్నై, కోయంబత్తూరు, త్రివేంద్రం, కొచ్చిన్‌తో పాటు పలు ప్రధాన నగరాలలో ఎగ్జిబిషన్‌లను నిర్వహిస్తారని, ఐతే నగరంలో నిర్వహించే ఎగ్జిబిషన్‌కు ఎంతో ప్రఖ్యాతి ఉందని, అందుకే ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేశామని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ఇక్కడే అధిక వ్యాపారం

నాంపల్లిలో నిర్వహించే ఎగ్జిబిషన్ ఘనంగా కొనసాగుతున్నది. ఇక్కడ నిర్వహించే ఎగ్జిబిషన్‌కు సందర్శకులు అధికంగా రావడంతో పాటు లాభాలు కూడా బాగా వస్తాయి. దేశంలోని పలు రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లలో మేము ప్రతీఏడాది స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నా ఈ ఎగ్జిబిషన్‌లో సందర్శకుల నుంచి వచ్చిన స్పందన ఎక్కడా కనిపించదు. ఇతర ఎగ్జిబిషన్‌లలో రెండు లక్షల రూపాయల వ్యాపారం చేస్తే ఇక్కడ దాదాపు ఇరవై నుంచి ముప్పై లక్షల వ్యాపారాన్ని చేస్తున్నాం. గత 42 సంవత్సరాలుగా ఇక్కడ స్టాల్ ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నాం.
-సాహిల్, శ్రీనగర్, జమ్మూ కశ్మీర్ ఎస్‌ఏ షాల్స్ స్టాల్



వ్యాపారం బాగుంటుంది

దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌లు కేవలం 10నుంచి 15 రోజుల పాటే కొనసాగుతాయి. గత సంవత్సరం నోట్ల రద్దు ప్రభావం కారణంగా వ్యాపారం మందకొడిగా సాగినా లాభాలను ఆర్జించాం. నగరంలోని నుమాయిష్ ద్వారా లాభాల ఎక్కువగా వస్తాయి.
-సంజయ్, బెంగుళూరు,న్యూ ఎరా హ్యాండ్లూమ్స్ స్టాల్



డ్రై ఫ్రూట్స్‌కు మంచి గిరాకీ

నుమాయిష్ ప్రారంభం నుంచి మా కుటుంబం డ్రై ఫ్రూట్స్ స్టాల్‌ను ఏర్పాటు చేస్తూ వస్తున్నాం. ఎగ్జిబిషన్‌లో డ్రై ఫ్రూట్స్‌కు బాగా గిరాకీ ఉంటున్నది. నుమాయిష్ హైదరాబాద్‌కు తలమానికం. దేశంలో నిర్వహించే ఏ ఎగ్జిబిషన్‌లో లేని విధంగా నగరంలోని నుమాయిష్‌లో గిరాకీ అధికంగా ఉంటున్నది. కర్ణాటక,గుజరాత్,ఢిల్లీ,బెంగుళూరు తదితర రాష్ట్రాలలో ఎగ్జిబిషన్‌ల కంటే ఇక్కడి నుమాయిష్ ఎంతో బాగుంటుంది.
-రయీజ్ మగ్దూం, మగ్దుమియాస్ కాశ్మీరి డ్రై ఫ్రూట్స్



చాలా బాగుంది

నుమాయిష్‌లో జమ్మూ ఉత్పత్తులతో స్టాల్‌ను ఏర్పాటు చేశాం. మా తండ్రి వారసత్వం తీసుకుని 1965 నుంచి ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ స్టాల్‌ను ఏర్పాటు చేసి మంచి లాభాలను ఆర్జిస్తున్నాం. సౌకర్యాలు కూడా ఇక్కడే బాగుంటున్నాయి.
-సురేందర్ కోల్, కాశ్మీర్ ,కెనాడ్ హౌజ్





ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్

కడ్తాల్: పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ.. మండలంలో 15 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. ముద్విన్ గ్రామంలో 8 మందికి, రావిచేడ్‌లో ఇద్దరికి, కడ్తాల్, చల్లంపల్లి, చరికొండ, న్యామతాపూర్, మక్తమాదరం గ్రామాల్లో ఒక్కొక్కరికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసినట్లు ఆయన వివరించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు దరఖాస్తు చేసుకునేవారు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మక్తమాదారం సర్పంచ్ యాట నర్సింహ, ముదిరాజ్, వీఆర్వోలు భాస్కర్‌రెడ్డి, మంజుల, టీఆర్ఎస్ ఏక్వాయిపల్లి గ్రామాధ్యక్షుడు సుమన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషిచేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: ప్రభుత్వ పాఠశాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ లలితమ్మ కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో జడ్పీటీసీ హరిప్రసాద్, ఎంపీడీవో వెంకట్రాములు, ఎంఈఓ రామేశ్వర్‌రెడ్డి, టీపీయూఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ఆమె నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజానికి భావిభారత పౌరులు పాఠశాలల్లో తీర్చిదిద్దబడతారని అలాంటి విద్యార్థులకు బోధన విషయంలో ఉపాధ్యాయులు చురుకైన పాత్ర పోషించాలన్నారు. నవసమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఉపాధ్యాయులు స్థానిక ప్రజ ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ బడుల పరిరక్షణలో ముందుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడుల బలోపేతానికి చేయూతనివ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రవిప్రకాశ్‌రావు, ఉపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, కాశీరావు, సుమరంజిత, విజయవర్ధిని, రాజేందర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, ధనుంజయ, అల్వాల్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అయ్యప్పస్వామి మహాపడిపూజ

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి, మాజీ హోంమంత్రి సబితారెడ్డి

కడ్తాల్: మండల కేంద్రంలో బుధవారం అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గుడురు లక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శివాలయంలో కోటి దీపోత్సవం ప్రధాన అర్చకులు, చండీ ఉపాసకుడు రేవల్లి రాజశర్మ, గురుస్వామి చంద్రమోహన్‌నాయర్ ఆధ్వర్యంలో పడిపూజోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహాపడి పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి, కల్వకుర్తి, ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేశ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.



తలకొండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఎంఈఓ సర్దార్‌నాయక్ ఎస్టీయూ టీఎస్ 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ టీఎస్ మండలాధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేశ్, గ్రంథపాలకుడు రాజేందర్‌రెడ్డి, హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు, జంగయ్య, రాజశేఖర్, అంజయ్య, అశోక్‌రెడ్డి, సురేశ్, స్వరూప, శ్రీలత, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

- తలకొండపల్లి

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: పాడిరైతులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని పశువైద్యులు విజయ్ కోరారు. మంగళవారం మండలంలోని మేడిగడ్డ, శంకర్‌కొండ తండాల్లో గాలికుంటు నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ తండాలో 362, శంకర్‌కొండ తండాలో 151 పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ.. గాలికుంటు నివారణ టీకాలు వేయించడం వల్ల పశువులకు కలిగే ప్రయోజనాలను పాడి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జగదీశ్, వైద్య బృందం మల్లేశ్వరి దేవి, పాలాక్షి, శివలింగం, హరీశ్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: మేడిగడ్డ తండాలో పశువుకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న వైద్యుడు విజయ్



మాడ్గుల: ఆర్కపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ శేఖర్, ఎంపీపీ జైపాల్‌నాయక్

మాడ్గుల: ఆర్కపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని ఎంపీపీ జైపాల్‌నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శేఖర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా 13వ తేదీ వరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత

మాడ్గుల: మండలంలోని అందుగుల గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు గ్రామానికి చెందిన సీహెచ్ అనిల్ మంగళవారం వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా వాటర్ ఫిల్టర్‌ను అందజేసినట్లు అనిల్ చెప్పగా గ్రామంలోని యువకులు పాఠశాల అభివృద్ధికి తమ చేతనైన సహాయం చేయాలని హెచ్‌ఎం లక్ష్మి కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాషిణి, రజని గ్రామస్తులు ఖాజామియా, వెంకటయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



అందుగుల పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను అందజేస్తున్న అనిల్

ఊరి మధ్య నుంచి వైన్ షాపును తరలించాలి

- మాడ్గుల గ్రామస్తుల నిరసన

మాడ్గుల: మండల కేంద్రంలోని వైన్‌షాప్‌ను వేరే చోటికి తరలించాలని గ్రామస్తులు మంగళవారం షాపు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు రోడ్డుపై నిలపడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పార్కింగ్ ఉన్న చోటనే వైన్ షాపును ఏర్పాటు చేయాలని మాడ్గుల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం వైన్‌షాపును తెరవకుండా గ్రామస్తులు అడ్డుకోవడంతో పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు ప్రజలను శాంతపరిచి వైన్‌షాపును తెరిపించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతున్న ఎక్సైజ్ అధికారులు

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- ఎంఈఓ సర్దార్‌నాయక్



విద్యార్థులతో పాఠం చదివిస్తున్న ఎంఈఓ సర్దార్ నాయక్

తలకొండపల్లి: ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని ఎంఈఓ సర్దార్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కర్కస్‌తండా ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎంత వరకు చదవడం, రాయడం వస్తుందనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ముందుకు సాగాలని సూచించారు.

విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు ఒగ్గు మహేశ్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో షాబుద్దీన్, భానుకిరణ్, మహేశ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మైసిగండి సర్పంచ్ మాదారం శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణ, వెంకటేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

- కడ్తాల్



టీఆర్ఎస్ మాడ్గుల మండల నాయకులు మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల సభ్యుడు ధర్మారెడ్డి, సుద్దపల్లి గ్రామ కన్వీనర్ శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్, మల్లేశ్ ఉన్నారు.

- మాడ్గుల

నేడు ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

కొందుర్గు: కొందుర్గులోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాయలంలో బుధవారం ఉదయం 11 గంటలకు ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఓ నర్సింగరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొందుర్గు, జిల్లెడ్‌చౌదరిగూడ మండలాల్లోని అన్ని గ్రామాల క్షేత్ర సహాయకులు, సీనియర్ మేట్లు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల ప్రారంభం, మరుగుదొడ్ల నిర్మాణం, ఫాంపాడ్ల ఏర్పాటుపై సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రమాదాలు



అప్పారెడ్డిగూడలో రోడ్డుపై వేసిన మట్టి కుప్ప

కొత్తూరు: మిషన్ భగీరథ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశిస్తున్నా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి ప్రజలకు సమస్యలను తెచ్చిపెడుతున్నది. నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పైపు లైన్లను వేసేందుకు గుంతలను తీశారు. పైపు లైన్ వేసినప్పటికీ గోతులను మూసివేయటం మరిచారు కాంట్రాక్టర్లు. తీసిన మట్టిని రోడ్డు మధ్యలో వేయడం.. పక్కనే గోతులు ఉండడంతో రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కోట్లు ఖర్చు చేస్తున్నా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నదని వాపోతున్నారు. గోతులను త్వరితగతిన పూడ్చాలని కోరుతున్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



తహసీల్దార్ రాంచందర్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కొత్తూరు: నందిగామ అయ్యప్ప ఆలయంలో నందిగామ తహసీల్దార్ కె.రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులకు తహసీల్దార్ కె.రాంచందర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. తహసీల్దార్‌ను అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో నందిగామ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమారస్వామి, నాయకులు నర్సింహ, నారాయణరెడ్డి, ఆర్ఐ సాగర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పందిరి విధానంలో టమాట సాగు

★ ఏడాది పొడవునా పంట

★ నీరు ఇంకే నేలలు అనుకూలం



మొయినాబాద్: ఆధునిక పద్ధతులతో కూరగాయల పంటల సాగుకు మండలంలోని కొంత మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన ఓ పెద్ద రైతు పందిరి సాగు ద్వారా టమాట సాగు చేస్తున్నారు. దీని వల్ల నాణ్యమైన ఉత్పత్తులు వచ్చి మార్కెట్లో మంచి డిమాండ్ పెరిగింది. ఈ రకం టమాటలను కొనుగోలు చేసేందుకు మెట్రో, రిలయన్స్, మోర్ తదితర కంపనీలు ఆసక్తి చూపుతున్నాయి. సరైన మెళకువలు పాటిస్తే సీజన్‌లోని ధరలను బట్టి ఎకరానికి రూ.1.50 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని వ్యవసాయ శాఖాధికారులు చెపుతున్నారు. ఏడాది పొడవునా ఈ పంటను సాగు చేయవచ్చు. అధిక దిగుబడులకు మాత్రం శీతాకాలం అనుకూలమైనది. బాగా నీరు ఇంకే బరువైన గరప నేలల్లో మంచి దిగుబడులు వస్తాయి. వర్షాకాలంలో మాత్రం తేలిక పాటి గరప నేలల్లో మాత్రమే పంట సాగు చేసుకోవాలి. శీతాకాలంలో ఇసుకతో కూడిన గరప నేలలు, బంక మట్టి నేలల్లో సాగు చేసుకోవచ్చు.

కూరగాయల సాగులో పందిరి విధానం రైతులకు లాభాల పంట పండిస్తున్నది. ఈ పద్ధతిలో సస్యరక్షణ సులువై.. నాణ్యమైన ఉత్పత్తులు పొందే అవకాశం అధికం. రైతులు సాధారణ పంట సాగు నుంచి మెల్లగా పందిరి సాగు విధానం వైపు అడుగులు వేస్తున్నారు. పందిరి సాగు విధానంతో అధిక దిగుబడులు రావడంతోపాటు మంచి లాభాలు పొందడానికి అవకాశం ఉంటుంది. అధికారుల సూచనల మేరకు కొందరు రైతులు పందిరి సాగుపై ఆసక్తి చూపుతున్నారు.

నాటే సమయం...

వర్షాకాలంలో అయితే జూన్, జులై నెలల్లో, శీతాకాలంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో, వేసవి కాలంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాటుకుంటే బాగుంటుంది. పందిరి రకానికి ఇంసోన-618 అనుకూలమైనవి. ఎకరాకు 60 నుంచి 80 గ్రాముల విత్తనాలు అవసరం. నారు పోసుకునే ముందు అధికారుల సలహా మేరకు మెటాలిక్స్, ట్రైకోడెర్మా, కల్చర్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలి. రసం పీల్చే పురుగుల బెడద తట్టుకునేలా విత్తనాలకు ఇమిడాక్లోప్రిడ్ పట్టించి ఆ తర్వాత శిలీంద్ర నాశనులతో విత్తన శుద్ధి చేయాలి.

నారు మడుల తయారీ...

ఎకరా పొలంలో నాటడానికి 1చ.మీ పొడవు, 4చ.మీ వెడల్పు విస్తీర్ణం గల 8–10 నారుమళ్లు తయారుచేసుకోవాలి. నారుకుళ్లు తెగుళ్లు సోకకుండా లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్‌తో నారుమళ్లను శుద్ధి చేసుకోవాలి. 10సెం.మీ లోతులో విత్తనాలను పల్చగా విత్తుకోవాలి. విత్తిన వెంటనే రోజ్‌క్యాన్‌తో నీటిని చల్లి పాలిథిన్ షీట్ లేదా వరి గడ్డితో నారుమళ్లను కప్పాలి. 7–10 రోజుల తర్వాత గడ్డిని తీసివేయాలి. 25–30 రోజుల వయస్సులో మొక్కలను నాటుకోవాలి.

యాజమాన్య పద్ధతులు...

మొక్కలను నాటే ముందు భూమిని మూడు నాలుగుసార్లు దున్నాలి. మీటర్ దూరం తేడాతో సాళ్ల రూపంలో నాటుకోవాలి. మొక్క కొద్దిగా ఎదుగగానే సుతిలిదారంతో పైకి కడుతుండాలి. కొమ్మలు కిందకు ఆనకుండా జాగ్రత్తపడాలి. ఈ విధంగా చేయడం వల్ల చెట్లకు గాలి వెలుతురు తాకుతుంది. దీంతో తెగుళ్ల ఉధ్రుతి తక్కువగా ఉంటుంది. కాయలకు ఎలాంటి మచ్చలు లేకుండా నాణ్యంగా కాస్తాయి.

ఎరువుల వాడకం...

దుక్కిలో ఎకరాకు 6–8 టన్నుల పశువుల ఎరువు వేసి కలియదున్నాలి. నాటేటప్పుడు ఎకరాకు 24 కిలోల పొటాష్ ఇచ్చే ఎరువులను వేసుకోవాలి. 48 నుంచి 60 కిలోల నత్రజనిని మూడు సమపాళ్లుగా చేసి, నాటిన 30, 40 , 60 రోజుల్లో వేయాలి. పూత దశలో లీటరు నీటికి 20 గ్రాముల యూరియాను కలిపి పిచికారీ చేస్తే 20 శాతం దిగుబడి పెరుగుతుంది. నాటే ముందు ఎకరాకు 12 కిలోలు బోరాక్స్ వేసినట్లయితే పండ్లు పగులకుండా ఉంటాయి. అలాగే జింక్ లోపాన్ని నివారించేందుకు ఎకరాకు 10 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి.

కలుపు నివారణ...

మొక్కలు నాటేముందు ప్లూక్లోరాలిన్ 45 శాతం ఎకరాకు లీటరు చొప్పున పిచికారీ చేసి భూమిలో కలియదున్నాలి. లేదా పెండిమిథాలిన్ 80 శాతం ఎకరాకు 1.5 లీ. లేదా ఆక్సిఫ్లోరోఫిన్ 23.5 శాతం 200మి.లీ చొప్పున ఏదో ఒక దానిని నాటే ముందు పిచికారీ చేయాలి. నాటిన 30–35 రోజుల సమయంలో గొర్రు లేదా గుంటకతో అంతరకృషి చేయాలి. పొలంలో కలుపు లేకుండా మొదట నాలుగు వారాల్లో అంతర కృషి చేసుకోవాలి. మొక్కలు ఎదిగాక వాటిని కదిలించకూడదు. వేసలిలో సాగు చేసే పంటకు తూర్పు, పడమర దిశలో నాటుకోవాలి.

ఆశించే తెగుళ్లు...

కాయతొలుచు పురుగు, పచ్చదోమ, రబ్బరు పురుగు లాంటివి ఆశిస్తాయి. నారుకుళ్లు తెగులు, ఆకుమాడు తెగులు, వడలు తెగులు, వైరస్ తెగులు, టమాట స్పాటెడ్ విల్ టు వైరస్ లాంటి తెగుళ్లు సోకుతాయి. వీటిని పరిశీలించిన తర్వాత సస్యరక్షణ చర్యలను చేపట్టాలి.

సమగ్ర సస్యరక్షణ చర్యలు...

పంట మార్పిడి చేస్తే ఎండు తెగులును నివారించవచ్చు. ఆవాలు, బంతి, ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేయడం వల్ల నులిపురుగు ఉధ్రుతి తగ్గుతుంది. వేసవిలో దుక్కులు దున్నుకోవడం వల్ల నేలలో నిద్రావస్థలో ఉన్న పురుగులు నివారించబడుతాయి. పొలం చుట్టూ జొన్న లేదా సజ్జ పంటను అడ్డ పంటగా వేస్తే రసం పీల్చే పురుగుల ఉధ్రుతి తగ్గించవచ్చు. బ్యాక్టీరియా, ఎండు తెగులు ఉన్నచోట ఎకరాకు ఆరు కిలోల బ్లీచింగ్ పౌడర్‌ను భూమిలో కలిసేలా దున్నాలి.

దిగుబడి ఎక్కువగా వస్తుంది

– జయరాజు, హార్టికల్చర్ ఇన్‌చార్జి అధికారి, మొయినాబాద్

పందిరి విధానంతో టమాట దిగుబడి ఎక్కువగా వస్తుంది. పండిన పంటకు మార్కెట్‌లో అధిక ధర కూడా పలుకుతుంది. పంట భూమిపై వాలకుండా ఉండటంతో టమాటకు మట్టి అంటకుండా ఉంటుంది. సాధారణ పద్ధతిలో టమాట పంట సాగు చేస్తే టమాట నేల మీద వాలి ఉండటంతో టమాటా కొద్దిగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పందిరి విధానంలో టమాటా సాగు చేయడం వలన అంతర పంటలు కూడా సాగు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. రైతులకు రెండు రకాలుగా ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది.

'టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి'

కొందుర్గు: కొందుర్గులో ఈ నెల 6న ఫ్రెండ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని టోర్నమెంట్ కన్వీనర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా రూ.30వేలు, రెండో బహుమతి రూ.15వేలు, మూడవ బహుమతిగా రూ. 5వేలు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రూరల్ విభాగంలో మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండో బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతిగా రూ.3వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగలవారు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్‌పటేల్ పాల్గొన్నారు.

ప్రతీ పని మనసుతో చేస్తే విజయం తథ్యం

★ మిస్ ఆస్ట్రేలియా ఎస్మా

మహేశ్వరం: ఆశయం నెరవేరాలంటే చేసే ప్రతిపని మనసుతో చేస్తే తప్పక విజయం సాధిస్తారని ఆస్ట్రేలియా మిస్ ఎస్మా తెలిపారు. మంగళవారం ఆమె నగరంలోని తుక్కుగూడలోని లిటిల్ ఎంజిల్స్ స్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆటాడారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ చూడాలని తనకు ఎప్పటి నుంచో కోరిక ఉండేదని అన్నారు. ఇక్కడికి వచ్చి స్కూల్ విద్యార్థులతో మమేకమవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల కృషి వల్ల ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. మిస్ ఆస్ట్రేలియా కోసం నాలుగుసార్లు కష్టపడ్డానని పేర్కొన్నారు. చిన్నతనంలో నాకు ఆడుకోవడానికి బొమ్మలు కొన్నుక్కోవడానికి డబ్బులు ఉండేవికావన్నారు. తనే సొంతంగా బొమ్మలు తయారు చేసుకొని ఎస్మా ఆవేదనతో ఆడుకునేదన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాబూరావ్, ఉపాధ్యాయులు విజయ్‌బాబు, సంపూర్ణ, విద్యార్థులు ఉన్నారు.

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots \ldots nc_r x^{x-2} \cdot a^2 + \cdots . + n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!} \ldots\ldots \frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $_{C_{11}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}\ then\ [r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 => r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_0 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_0 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots + a_{2n\to} \ldots\ldots\ldots (2)$

Put $x = -1$ in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots + a_{2n} \ldots\ldots\ldots (3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1}17\text{-}1).2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}{}^{17})\text{-}2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2} \ldots + {}^nC_{n-1}17)]\text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21C_{2r}+3$.Now the coefficient of $(3r+4)^{th}$ term $21C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21C_{3r}+3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots, \ldots\ldots\infty$

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1\ \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r \cdot a_2 = {}^nC_r \cdot a_3 = {}^nC_{r+1} \cdot a_4 = C_{r+2}$

$LHS = \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

$R.H.S = \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nc_{r+1}}{{}^nc_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2nd and 4th terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\, a^{n-r}x^r$

2nd term = $T_2 = T_{1+1} = {}^nC_1\, a^{(n-1)}x^x = 240$ ....(1)

3rd term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4th term = $T_4 = T_{3+1} = {}^nC_3\,(a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1} \ldots (iv).\ \frac{{}^nc_r}{{}^nc_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{{}^nc_3 a^{n-3}}{{}^nc_2 a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)} \ldots\ldots (v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{3}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2} \ldots (vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2+\frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

గొల్ల, కురుమలకు ప్రభుత్వం చేయూత

- కడ్తాల్ మండలంలో 113 యూనిట్ల గొర్రెలు పంపిణీ
- ఆనందంలో పెంపకందారులు



ప్రభుత్వం సబ్సిడీపై అందించిన గొర్రెలు

కడ్తాల్: గొల్ల, కురుమల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నది. గ్రామాల్లో అర్హులైన వారికి గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తూ.. గొల్ల, కురుమల జీవితాల్లో వెలుగులు నింపుతున్నది. సంవత్సరం వ్యవధిలోనే గొర్రెల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేదరికంలో ఉన్న గొల్ల, కురుమలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తున్నది. ప్రభుత్వం రూ.1 లక్ష 25 వేలు సబ్సిడీ ఇస్తుండగా, గొర్రెల యూనిట్‌కు ఎంపికైన లబ్ధిదారుడు రూ.31,250 చెల్లిస్తున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం ఒక పోటేలుతోపాటు, 20 గొర్రెలను అందిస్తున్నది. మండలంలో 1187 మంది లబ్ధిదారులు ఉండగా... రెండు విడుతల్లో వారికి గొర్రెలను అందించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మండలంలో ఇప్పటివరకు చరికొండ, ముద్విన్, సాలార్‌పూర్ గ్రామాల్లోని లబ్ధిదారులకు 113 యూనిట్లను అందజేశారు. పంపిణీ కోసం అధికారులు, ఇతర రాష్ర్టాలకు వెళ్లి గొర్రె పిల్లలను తీసుకువస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల యూనిట్ల పంపిణీని అధికారులు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. అలాగే గొర్రెలకు ఏవైనా వ్యాధులు వస్తే, వాటికి వైద్యం అందించడానికి ప్రభుత్వం 1962 కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసింది. గొర్రెల పెంపకందారులు 1962కు ఫోన్ చేసి సమస్యను వివరిస్తే వెంటనే పశువైద్యులు వచ్చి గొర్రెలకు చికిత్సను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గొర్రెలకు ఉచితంగా వైద్యం అందించడంతోపాటు మందులను పంపిణీ చేస్తారు.

గొర్రెలను అందించడం ఎంతో మేలు..



సబ్సిడీపై గొర్రెలను అందించడంతో గొల్ల, కురుమలకు ఎంతో మేలు జరుగుతున్నది. మొదటి విడుతలోనే నాకు గొర్రెల యూనిట్ వచ్చింది. ప్రభుత్వం అందించిన గొర్రెలతో పాటు, గతంలో మాకు కొన్ని గొర్రెలు ఉండేవి. ఈ యూనిట్‌తో ఆర్థికంగా బలపడటానికి అవకాశం దొరికింది

–రాములుయాదవ్, ముద్విన్ గ్రామం

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..



గొల్ల, కురుమలకు సబ్సిడీపై గొర్రెలను అందిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. గతంలో ఎప్పుడూ లేనివిధంగా సీఎం కేసీఆర్ గొల్ల, కురుమల అభివృద్ధికి కృషి చేయడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ గొర్రెలతో గొల్ల, కురుమలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వీలు దొరికింది. కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

– జంగయ్యయాదవ్, ముద్విన్ గ్రామం

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..



గొర్రెల పెంపకందారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలి. జీవాలకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అలాగే గొర్రెలకు వచ్చే సీజనల్ వ్యాధులపై పెంపకందారులు జాగ్రత్తలు వహించాలి. ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను పెంపకందారులు రెట్టింపు చేసేందుకు కృషి చేయాలి.

– వెంకట్‌యాదవ్, మండల పశువైద్యాధికారి, కడ్తాల్

వరుస చోరీలు చేస్తున్న దొంగ అరెస్టు

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిందితుడిపై పలు కేసులు
- ఆరున్నరతులాల బంగారం రికవరీ



ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివరాలను వెల్లడిస్తున్న సీఐ రవీంద్రప్రసాద్

ఆమనగల్లు, నమస్తేతెలంగాణ: వృద్ధులకు మాయమాటలు చెప్పి వారివద్ద నుంచి బంగారు ఆభరణాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆమనగల్లు సీఐ రవీంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ రాములింగారెడ్డితో కలిసి విలేకరులతో ఆయన వివరాలను వెల్లడించారు. వనపర్తిజిల్లాలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన వీర్ల ఈశ్వరయ్య గతంలో డ్రైవర్‌గా పనిచేశాడు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో దొంగగా మారాడు. గత ఏడాది జులై 21వ తేదీ శుక్రవారం తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన బాలమైసమ్మ అనే వృద్ధురాలిని మాటల్లో దింపి ఆమె వద్ద ఉన్న మూడు తులాల నానుతోపాటు బంగారు బిల్లను ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ఈశ్వరయ్యపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్, బిజినపల్లి, వనపర్తి, అడ్డాకుల, మక్తల్ పోలీస్‌స్టేషన్లలో ఇతడిపై పలు దొంగతనాల కేసులు నమోదైనట్లు తెలిపారు. కేవలం వృద్ధులనే ఈశ్వరయ్య టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆమనగల్లు పట్టణంలో చోరీ చేసిన విధంగానే గతంలో 2015 సంవత్సరంలో నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలో జయమ్మ అనే వృద్ధురాలిని మోసం చేసి ఆమె వద్ద నుంచి రెండు తులాల పుస్తెల తాడు, మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో 2016లో లక్ష్మమ్మ అనే వృద్ధురాలి వద్ద గెంటీలను తస్కరించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా నిందితుడు పట్టణాల్లో జరిగే సంతల్లో సంచరిస్తూ వృద్ధులను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతూ.. తప్పించుకు తిరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమనగల్లు పట్టణంలో పల్లవి బేకరీ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఈశ్వరయ్యను క్రైమ్ డిపార్ట్‌మెంట్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తే వరుస దొంగతనాల వివరాలు వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు.

నిందితుడి వద్ద నుంచి ఆరున్నరతులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగను పట్టుకోవడంలో చురుకైన పాత్రవహించిన క్రైమ్ డిపార్ట్ మెంట్ హెడ్‌కానిస్టేబుల్ అబ్దుల్లా, సిబ్బంది రవీందర్, గురుప్రసాద్ బృందాన్ని సీఐ అభినందించారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకోని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

‘గేటెడ్’ గృహమే కదా.. స్వర్గసీమ

- మారుతున్న నగరవాసుల ట్రెండ్
- భద్రత, ప్రకృతి ఒడిలో గడిపేందుకే మొగ్గు
- నివాసం ఎంపికలో కొత్తదనం వైపు అడుగులు
- ఆదరణ బట్టి నిర్మాణాల్లో ఊపు పెంచిన రియల్టర్లు
- 31 చోట్ల నిర్మాణాలకు ముందుకొచ్చిన సంస్థలు
- కళ్లు చెదిరే నిర్మాణాలతో ప్రత్యేక కళను సంతరించుకుంటున్న ఔటర్
- హెచ్‌ఎండీఏ అభివృద్ధి ప్రాంతాల్లో రియల్ కళ



సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ : హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) పరిధిలో నిర్మాణ రంగం అంతర్జాతీయ ప్రమాణాలతో దూసుకుపోతున్నది. ముఖ్యంగా రాజధాని మణిహారమైన ఔటర్ రింగ్‌రోడ్డు వెంట వెలుస్తున్న గేటెడ్ కమ్యూనిటీలతో నూతన కళను సంతరించుకుంటున్నది. భద్రత, ప్రకృతి వాతావరణం, మెరుగైన ప్రజా రవాణాల దృష్ట్యా గేటెడ్ కమ్యూనిటీల వైపు నగరవాసులు మొగ్గు చూపుతున్నారు. ఈ విషయంలో హంగులు, అర్భాటాలకే కాకుండా భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్నారు. మొన్నటి వరకు అపార్టుమెంట్లు, ఇండిపెండెంట్ హౌస్‌ల చుట్టూ తిరిగిన వాళ్లు గేటెడ్ కమ్యూనిటీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. అపార్టుమెంట్లలో చుట్టూ మనుషులు ఉన్న పండుగలకు, సెలవులకి తప్ప ఎవరూ కలిసే అవకాశం ఉండదు. కానీ గేటెడ్ కమ్యూనిటీలో అలా ఉండదు. దీంతో వీటిలో ఉండేందుకే ఆసక్తి కనబర్చుతున్నారు. ఈ నేపథ్యంలోనే గడిచిన మూడేళ్లలో ఔటర్ వెంట 31 చోట్ల గేటెడ్ కమ్యూనిటీల ఏర్పాటు చేస్తూ రియల్టర్లు హెచ్‌ఎండీఏను ఆశ్రయించడం వీటికి ఎంత డిమాండ్ ఉందో ఇట్టే అర్థమవుతున్నది.

ప్రకృతి ఒడిలో గడిపేందుకే మొగ్గు...!

నగరంలో ఇరుకు స్థలాలు కావడంతో నగర వాసులు కొత్తదనం కోరుకుంటున్నారు..కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరంలో ఉండలేక ప్రకృతి ఒడిలో గడిపేందుకే ఆరాటపడుతున్నారు. ఇందుకోసం రూ.కోట్లు ఖర్చు పెట్టడానికైనా వెనుకాడడం లేదు..నార్త్ ఇండియన్స్, ఉన్నత వర్గాలు, ఐటీ ఉద్యోగులు, ప్రవాస భారతీయులు గేటెడ్ కమ్యూనిటీల వైపు దృష్టి సారిస్తున్న తరుణంలో రియల్టర్లు ఔటర్ వెంట నిర్మాణాల జోరును పెంచారు. పిల్లలు ఆడుకోవడం దగ్గర నుంచి పెద్ద వాళ్లు కాలక్షేపం చేసే వరకు అన్ని సౌకర్యాలు ఇందులో కల్పిస్తుండడంతో కొనుగోలు చేసే వారీ సంఖ్య ఇటీవల గణనీయంగా పెరిగింది. సేఫ్టీ, ఎన్విరాల్‌మెంట్, ఎమ్యూనిటీస్ ఉంటుండడంతో ధర కొంచెం ఎక్కువే అయినా ఇదే బెటర్ అంటున్నవారే ఎక్కువగా ఉంటున్నారు. స్విమ్మింగ్ పూల్, టెన్నిస్, ఆట స్థలాలు, ఇరుగుపొరుగు కలిసి మెలిసి ఉండే వాతావరణం, వాలీబాల్ నుంచి బాస్కెల్‌బాల్, క్లబ్ హౌస్, లైబ్రరీ, జిమ్, మినీ థియేటర్లు ఇలా అన్ని సౌకర్యాలను ఈ గేటెడ్ కమ్యూనిటీలో దొరుకుతుండడంతో ఆరోగ్యకరమైన వాతావరణానికి సై అంటుండడం గమనార్హం.

ఈ ప్రాంతాల్లో యమ క్రేజీ...

ఆమీన్‌పూర్, దూలపల్లి, బాచుపల్లి, మోఖిల, గుండ్లపోచంపల్లి, ఉస్మాన్ నగర్, కోకాపేట, బాచుపల్లి, శ్రీనగర్, కిష్టారెడ్డి పేట, నెక్నాంపూర్, ఆదిబట్ల, గండిపేట, కొల్లూరు, కిస్మత్‌పూర్, బండ్లగూడ, బౌరంపేట, మల్లంపేట, శంకర్‌పల్లి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీల లుక్ సంతరించుకుంది. గడిచిన మూడేళ్లలో 31 ప్రాంతాల్లో రియల్టర్లు హెచ్‌ఎండీఏకు దరఖాస్తులు చేసుకున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఒక్కో వెంచర్‌లో 100 లోపు ప్లాట్లు ఉండేలా ..అన్ని మౌలిక వసతులను కల్పిస్తూ నగర వాసుల నుంచి ఆదరణ పొందుతున్నారు. ముఖ్యంగా రూ. 50 లక్షల నుంచి మూడు కోట్ల వరకు అందుబాటులో తీసుకువస్తున్నారు. ఐతే గేటెడ్ కమ్యూనిటీలో సౌకర్యాలు పెరిగే కొద్దీ వీటి ధర రూ.8 కోట్లకు పైగా చేరుతుండడం గమనార్హం. హాస్పిటలైజేషన్, షాపింగ్ సౌకర్యాలను సైతం కల్పిస్తున్నారు.

గ్రోత్ కారిడార్‌కు మహర్దశ



అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అన్ని చోట్లకు వీలుగా ఔటర్‌కు ప్రజా రవాణాను మెరుగుపర్చుతున్నాం. నగర వాసుల డిమాండ్‌కు అనుగుణంగా సంస్థ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్ల ఏర్పాటుతో పాటు నిర్మాణ రంగ అనుమతులను పక్కా పారదర్శకంగా చేపడుతున్నాం. ఔటర్ వెంట నిర్మాణ రంగం జోరు మీదున్నది. అన్ని జిల్లాల నుంచి వచ్చే వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీ (రోడ్డు మార్గాలు), ఇంటర్మీడియట్ రోడ్లు, నగరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి ఔటర్‌కు అనుసంధానం చేసేందుకు అన్నీ చర్యలు చేపడుతున్నాం. భవిష్యత్తులో ఔటర్ వెంట 13 టౌన్‌షిప్‌ల ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం వీటి ప్రతిపాదన దశలో ఉన్నా యి. ఔటర్‌లో గ్రోత్ కారిడార్‌ను అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

– తొగర్ల చిరంజీవులు, హెచ్‌ఎండీఏ కమిషనర్

15 రోజుల్లోనే అనుమతులు



గేటెడ్ కమ్యూనిటీలకు ఆదరణ పెరిగింది. నగర వాసుల డిమాండ్ దృష్ట్యా గతంలో కంటే ఈ నిర్మాణాల వైపు రియల్టర్లు మొగ్గు చూపుతున్నారు. ఐతే ఈ నిర్మాణ అనుమతులను పారదర్శకంగా మంజూరు చేస్తున్నాం. డీపీఎంఎస్ విధానం ద్వారా 30 రోజుల్లోగా అనుమతులు ఇస్తున్నాం. ఐతే అన్ని పత్రాలు సరిగ్గా ఉన్న దరఖాస్తులకు 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నాం. దరఖాస్తు సమయంలో భూ యాజమాని పత్రాలు (ఈసీ, సేల్‌డీడ్, పట్టాదారు పాస్‌బుక్/పహాణీ), ఆటో డీసీఆర్‌లో ప్లాన్లు, రెవెన్యూ స్కెచ్, 200 మీటర్ల వరకు వాటర్ బాడీ ఉంటే ఎన్‌వోసీ (ఇరిగేషన్/రెవెన్యూ), మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్, నాలా కన్జర్వేషన్, సాయిల్ టెస్టింగ్ రిపోర్టు (20వేల స్కేర్ యార్ట్స్ పైబడి ఉంటే) ఇలా తగిన పత్రాలు తప్పనిసరి. దరఖాస్తు సమయంలో రియల్టర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో అనుమతులు ఇచ్చేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

– పురుషోత్తం రెడ్డి, హెచ్‌ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్

జడ్పీలో నూతన సంవత్సర వేడుకలు


– కేక్ కట్ చేసిన చైర్‌పర్సన్ సునీతారెడ్డి



కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ : జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్ రెడ్డి న్యూ ఇయర్ కేకును కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలందరికీ అన్నివిధాలా మేలు కలుగాలని ఆకాంక్షించారు. జిల్లా మరింత అభివృద్ధి చెందాలని, ఈ దిశగా జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ ఇన్‌చార్జి సీఈ రాజేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీకాంత్‌రెడ్డి, ధారూర్ జడ్పీటీసీ రాములు, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు రూపేందర్‌రెడ్డి, జడ్పీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

టంగుటూరులో వేప కల్లు..



శంకర్‌పల్లి రూరల్ : మండలంలోని టంగుటూరు గ్రామ శివారులో గల వేప చెట్టుకు మూడ్రోజులుగా కల్లు కారుతుంది. మూడ్రోజుల క్రితం ఆ చెట్టు నుంచి కల్లు కారడం గమనించిన కొందరు అక్కడ వాటర్ బాటిళ్లను కట్టారు. రోజూ సుమారు మూడున్నర లీటర్ల కల్లు వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అరుదుగా లభించే వేప కల్లును గ్రామస్తులు ఇష్టంగా సేవిస్తున్నారు. వేప కల్లుతో డయాబెటిస్, షుగర్, గ్యాస్ ట్రబుల్ తదితర రుగ్మతల నివారణకు ఉపయోగపడుతుందని వారు చెప్తున్నారు.

రైతులకు అందుబాటులో కందుల కొనుగోలు కేంద్రాలు

- కందులకు రూ.200 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం
- చేవెళ్ల, షాబాద్‌లో కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, నమస్తే తెలంగాణ/ షాబాద్ : రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో, షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో నాఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలకు మద్దతు ధర కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని రకాల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నదన్నారు. జిల్లాలో ఇప్పటికే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, చేవెళ్ల నియోజకవర్గంలో 13,048 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఈసారి కందుల సాగు ఎక్కువగా ఉందని, అందుకనుగుణంగా చేవెళ్ల, షాద్‌నగర్, సర్దార్‌నగర్, ఆమనగల్లు ప్రాంతాల్లో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులు పండించిన కందులను దళారులకు అమ్మకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కందులు క్వింటాకు రూ.5250 ఉండగా, ప్రభుత్వం అదనంగా రూ.200 బోనస్ అందిస్తుందని చెప్పారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తుందని, పెట్టుబడికిగాను ఎకరాకు రూ.8వేలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. చేవెళ్లలో ఎంపీపీ బాలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవుని విజయలక్ష్మి, వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డి, డీసీఎంఎస్ జిల్లా అధికారి శివారెడ్డి, ఏజీఎం పాండురంగం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి శివారెడ్డి, నాయకులు దేవుని శర్వలింగం, పాండుయాదవ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి హైమద్ పాల్గొన్నారు. సర్దార్‌నగర్‌లో షాబాద్ ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతి, జడ్పీటీసీ జడల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేరిగూడెం వెంకటయ్య, ఎంపీడీఓ పద్మావతి, గ్రామ సర్పంచ్ కొమ్ము నర్సింహులు, ఎంపీటీసీ ఎడ్ల మౌనిక తదితరులు పాల్గొన్నారు.



షాబాద్ : సర్దార్‌నగర్ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీపీ జ్యోతి, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి మార్కెట్ చైర్మన్ వెంకటయ్య



చేవెళ్ల మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య